


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 01-10-2020 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 20 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# వారంతా నిర్దోషులే...!



- బాబ్రీ మసీదు కేసు తీర్పు వెలువరించిన సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం
- హర్షం వ్యక్తం చేసిన అద్వానీ
- 32 మంది నిందితులకు ఊరట

28 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెర

లఖ్‌నవూ: ఎన్నో ఏళ్ల నుంచి ఉత్కంఠగా ఎదురుచూస్తోన్న బాబ్రీ మసీదు కూల్చివేత కేసుకు తెరపడింది. మసీదు కూల్చివేత కేసులో నిందితులుగా ఉన్న మాజీ ఉప ప్రధాని ఎల్.కె.అద్వాణీ(92), మురళీ మనోహర్ జోషి(86), ఉమా భారతితోపాటు ఆరోపణలు ఎదుర్కొంటున్నవారంతా నిర్దోషులుగా తేలుస్తూ సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం ఈ రోజు తీర్పు చెప్పింది. వీరంతా నేరపూరిత కుట్రకు పాల్పడ్డారనేందుకు ఎటువంటి ఆధారాలు లేవని కోర్టు పేర్కొంది. నిందితులపై మోపిన అభియోగాలను సీబీఐ నిరూపించలేకపోయిందని కోర్టు అభిప్రాయపడింది. సరైన ఆధారాలు లేనందున వారందరిపై అభియోగాలు కొట్టివేస్తున్నట్లు న్యాయమూర్తి సురేంద్ర కుమార్ యాదవ్ తీర్పులో వెల్లడించారు. విచారణలో భాగంగా 351 మంది సాక్షులను సీబీఐ విచారించింది. ఈ కేసులో మొత్తం 49 మంది నిందితులు ఆరోపణలు ఎదుర్కోగా కేసు విచారణలో ఉండగానే 17మంది మరణించారు. 28 సంవత్సరాల సుదీర్ఘ విచారణ అనంతరం సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం సెప్టెంబర్ 30న కీలక తీర్పు వెలువరించింది.

తీర్పు సమయంలో ప్రస్తుతమున్న 32మంది నిందితులంతా కోర్టులో హాజరు కావాలని సెప్టెంబర్ 16న న్యాయమూర్తి ఆదేశాలిచ్చారు. అయితే, వయోభారం, కరోనా కారణంగా అద్వాణీ, మురళీ మనోహర్ జోషి, మహంత్ నృత్యగోపాల్ దాస్‌లు కోర్టుకు హాజరు కాలేకపోయినట్లు తెలుస్తోంది. ఉమాభారతి, కల్యాణ్ సింగ్‌లకు కరోనా సోకడంతో వారు ప్రస్తుతం ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. దీంతో వారు తీర్పు సమయంలో కోర్టుకు హాజరుకాలేదు. వీరంతా తీర్పు సమయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అందుబాటులో ఉన్నారు. ఇక సాక్షి మహారాజ్, వినయ్ కటియార్, ధరమ్ దాస్, పవన్ పాండే, వేదాంతి, లల్లూసింగ్, చంపత్‌రాయ్‌లతోపాటు మిగతావారంతా కోర్టుకు హాజరయ్యారు. ఇక ఈ కేసు

తరువాయి 2లో..

## ఇకపై రైతుల ఇంటికే ఎరువులు, ఎస్ఎంఎస్‌లు




రైతు సంక్షేమానికి సీఎం జగన్ మరో ముందడుగు

ఆర్‌బీకేల్లో పీఓఎస్ వెర్షన్ ప్రారంభం

కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి సదానంద గౌడ

అమరావతి: రైతు సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో ముందడుగు వేశారు. రైతు భరోసా కేంద్రాల నుంచి ఎరువుల సరఫరాకు సంబంధించి

తరువాయి 2లో..



## ఆలయాలపై దాడులు దేశానికి నష్టం

: చినజీయర్

విశాఖపట్నం : ఆలయాలపై ఎవరు దాడులు చేసినా తప్పేనని, అలాంటి వాళ్లను ప్రభుత్వం

తరువాయి 2లో..

## దశాబ్దాల పోరాటానికి సీఎం జగన్ పరిష్కారం చూపారు

డిప్యూటీ సీఎం పుష్ప శ్రీవాణి



విజయవాడ: దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా గిరిజనులకు సీఎం జగన్ భూమి హక్కు కల్పిస్తున్నారని డిప్యూటీ సీఎం పుష్ప శ్రీవాణి అన్నారు. ఈ మేరకు ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'అనేక దశాబ్దాల గిరిజనుల పోరాటానికి సీఎం జగన్ పరిష్కారం చూపారు. ఏ గిరిజనుడు, గిరిజన సంఘాలు పోరాటాలు చేయకుండానే సీఎం జగన్ ఈ హక్కులు కల్పిస్తున్నారు. లక్షా 10 వేల మందికి ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఇస్తున్నాం. సుమారు 2 లక్షల ఎకరాలు పంపిణీ చేస్తున్నాం. కమ్యూనిటీ పట్టాల ద్వారా 60 వేల మందికి పంపిణీ చేస్తున్నాం. లక్షా 60 వేల ఎకరాలు కమ్యూనిటీ పట్టాలిస్తున్నాం. భూములు లేని గిరిజనులకు కూడా ఒక్కొక్కరికి 2 ఎకరాలు పంపిణీ చేస్తున్నాం. అనేక దశాబ్దాలుగా

తరువాయి 2లో..

## బ్రహ్మోస్ క్షిపణి పరీక్ష విజయవంతం



భువనేశ్వర్: భారత్ రక్షణ పరిశోధన రంగంలో శరవేగంగా దూసుకు పోతున్నది. తాజాగా విస్తృత శ్రేణికి చెందిన బ్రహ్మోస్ క్రూయిజ్ క్షిపణిని విజయవంతంగా

తరువాయి 2లో..

## ఇదొక అద్భుతమైన నిర్ణయం



మున్సిపల్ మంత్రి బొత్స సత్యనారాయణ

తాడేపల్లి : ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేరుస్తున్నారని మున్సిపల్ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. చంద్రబాబు ఎప్పుడైనా ఒక్క ఉచిత బోరు వేయించారా అని ఆయన ప్రశ్నించారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, 'రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. బీసీల

తరువాయి 2లో..

## కరోనా వైరస్ కట్టడిలో ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలిచింది

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఆళ్ల నాని




విజయవాడ: కరోనా వైరస్ కట్టడిలో ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఆళ్ల నాని తెలిపారు. విజయవాడలో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. దేశంలోనే కరోనా పరీక్షలు అత్యధికంగా చేసిన రాష్ట్రం ఏపీ అని పేర్కొన్నారు.. 14 ల్యాబ్‌లు ఏర్పాటు చేసి రోజుకు సుమారు 70వేల పరీక్షలు చేస్తున్నారన్నారు. కోవిడ్-19పై ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తూ తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇలాంటి విపత్కర

తరువాయి 2లో..

## ఆహార శుద్ధి విధానంపై రాష్ట్రస్థాయి సదస్సు ప్రారంభం



విజయవాడ : ఆహార శుద్ధి విధానం 2020-25 రాష్ట్రస్థాయి సదస్సును వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి కురసాల కన్నబాబు ప్రారంభించారు. ఆహార శుద్ధి విధానల తీరుతెన్నులు, ఆహార శుద్ధి విధాన అమలు తదితర అంశాలపై విజయవాడ ఏపీఐఐసీ కార్యాలయంలో సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రభుత్వ లక్ష్యాలు, గ్రామీణ అభివృద్ధి, ఉపాధి కల్పన, పరిశ్రమ నైపుణ్య అభివృద్ధి తదితర అంశాలపై

తరువాయి 2లో..




## బాధ్యతగా విధులు నిర్వహించండి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించండి

జిల్లా కలెక్టర్ వి.వినయ్‌చంద్

విశాఖపట్నం : సచివాలయ ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని, లేనట్లయితే క్రమశిక్షణ చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ పేర్కొన్నారు. బుధవారం ఆయన ప్రభుత్వ విప్, మాడుగుల శాసనసభ్యులు బూడి ముత్యాలనాయుడు తో కలిసి చీడికాడ మండలం జె. బీ.పురం, జి.కొత్తపల్లి, కోనాం గ్రామాలలో పర్యటించారు. గ్రామ సచివాలయ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామంలోని అర్హులందరికీ తప్పక అందేలా చూసే బాధ్యత సచివాలయ ఉద్యోగుల దేనని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఏమిటి,

తరువాయి 2లో..



# త్వరితగతిన ఉద్యానపంటల లెక్కింపు

## జిల్లా కలెక్టర్ జె.నివాస్



శ్రీకాకుళం : జిల్లాలో చేపడుతున్న కొవ్వాడ అణువిద్యుత్ కేంద్రంకు సంబంధించిన ఉద్యాన పంటలు, ఇతర మొక్కలకు సంబంధించిన లెక్కింపును త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కొవ్వాడ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ మరియు ఇతర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొవ్వాడ అణువిద్యుత్ కేంద్రం భూసేకరణకు సంబంధించిన భూములలోని ఉద్యాన పంటలకు సంబంధించి ఉద్యాన శాఖ మరియు ఇతర పంటలకు సంబంధించిన విలువలను అటవీశాఖ అధికారులు త్వరితగతిన లెక్కింపు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాల వారీగా ఎంత విస్తీర్ణంలో ఉద్యాన పంటలు ఉన్నాయో సవివరంగా ఉండాలని ఆయన స్పష్టం చేసారు.

కొవ్వాడ అణు విద్యుత్ కేంద్రం అదనపు సి.ఇ బంగారు శెట్టి మాట్లాడుతూ టౌన్ షిప్ కోసం 350 ఎకరాలు, ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్మాణానికి 213 ఎకరాలు అవసరమని జిల్లా కలెక్టర్ కు వివరించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా అటవీ శాఖాధికారి సందీప్ కృపాకర్ గుండాల, జిల్లా రెవిన్యూ అధికారి బలివాడ దయానిధి, రెవిన్యూ డివిజనల్ అధికారి ఐ. కిషోర్, కొవ్వాడ యూనిట్ ప్రత్యేక ఉపకలెక్టర్ బి.శాంతి, సర్వే మరియు భూరికార్డుల శాఖ సహాయ సంచాలకులు కె.ప్రభాకర్, కొవ్వాడ అణు విద్యుత్ కేంద్రం కార్యనిర్వాహక ఇంజినీర్ దేవర, రణస్థలం తహశీల్దార్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో గాన గంధర్వ బాలు విగ్రహం, ఆడిటోరియం ఏర్పాటు చేయాలి

## - చెరువు రామకోటయ్య



విశాఖపట్నం : సినీ వినీలాకాశంలో ఒక వెలుగు వెలిగిన ధ్రువతార ఎస్పీ బాలసుబ్రమణ్యం మృతి ఎవరూ జీర్ణించుకోలేనిదని భారతీయ జనతా పార్టీ నాయకులు చెరువు రామకోటయ్య అన్నారు. తన గానంతో కళామతల్లికి సుగంధాలు అద్ది, గమకాల సుమమాల లు వేసిన మమతానురాగాల మహనీయుడు. తెలుగు భాషకు పట్టం కట్టిన సంగీత శిఖరం బాలు అని ఒక ప్రకటన లో పేర్కొన్నారు. తెలుగు వారికి తరగని సంపద అందించిన బాలు వారసత్వాన్ని ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న బాలు అభిమానులంతా సంఘటితం కావలసిన ఆవశ్యకత ఉందని తెలిపారు. బాలు అందించిన సినీ, సంగీత, భాషా సంపదలను నేటి తరానికి సులభంగా అందుబాటులో ఉంచే విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందని తెలియజేసారు. విశాఖపట్నం అంటే బాలసుబ్రమణ్యం గారికి అత్యంత ఇష్టమని, అందుకే ఎవరు పిలిచినా వేంటనే వచ్చేవారని, విశాఖను ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక రాజధానిగా ఆయన పేర్కొన్న సందర్భాలు అనేకమని రామకోటయ్య చెప్పారు. అందుకే ఆయన విగ్రహాన్ని విశాఖలో ఏర్పాటు చేయడం సముచితమైన నిర్ణయం అవుతుందని, ఆయన పేరిట ఒక ఆడిటోరియం నిర్మించి అందులో ఆయన పాటలు, టీవీ కార్యక్రమాల వీడియోలు మొదలైనవన్నీ భద్రపరిస్తే భవిష్యత్ తరాలకి మేలు చేసిన వారం అవుతామని అన్నారు. ఆడిటోరియం లో నిత్యం కార్యక్రమాలు జరిగేలా చూడాలని, ఇందుకుగాను ఎస్పీ బాలసుబ్రమణ్యం అభిమానిలంతా సమావేశమై ఒక నిర్మాణాత్మక ప్రణాళికను రూపొందించాలని, కార్యాచణ ను అమలుపరిచేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సూసించారు. బాలు అందించిన సినీ, సంగీత, భాషా సంపదలను కాపాడుకొంటూ భవిష్యత్ తరాలకు అందించడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. భాష యొక్క గొప్పతనాన్ని, తెలుగు సినిమా చరిత్రలో గత జ్ఞాపకాలను ప్రస్తుత తరాలకు అందిస్తూ, సినిమా రంగానికి చెందిన ఎందరో మహానుభావుల గొప్పతనాన్ని సందర్భానుసారం అందరికీ తెలియజేసే మేధా సంపత్తి ఒక్క బాలసుబ్రహ్మణ్యం గారికి మాత్రమే సొంతమని పేర్కొన్నారు. మన తెలుగు సంగీత ప్రభను విదేశాల్లో చాటిన గొప్ప ప్రతిభావంతులు బాలు గారని, సంగీత సరస్వతి తన దాహాన్ని తీర్చుకోవడానికి బాలు గారిని ఒక సూత్రదారిగా ఎంపిక చేసుకుందని రామకోటయ్య తెలియజేసారు.

## బ్రహ్మోస్ క్షిపణి పరీక్ష విజయవంతం

పరీక్షించింది.

ఒడిశాలోని చాందీపూర్ రేంజ్ నుంచి ఈ ప్రయోగం నిర్వహించారు. ఈ క్షిపణి 400 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను విజయవంతంగా చేధించగల సామర్థ్యం కలిగి ఉన్నది. డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో) చేపట్టిన పీజే-10 ప్రాజెక్టు కింద ఈ పరీక్ష చేపట్టారు. దేశీయంగా రూపొందిందిన బూస్టర్‌తో ఈ బ్రహ్మోస్ క్షిపణిని లాంచ్ చేశారు.

# బాధ్యతగా విధులు నిర్వహించండి

వాటికి కావలసిన అర్హతలు ఏమిటి, సచివాలయం నిర్వహించే విధులు ఏమిటి అని వారిని ప్రశ్నించారు. వార్డు వాలంటీర్లు చేయవలసిన పనుల గురించి సమీక్షించారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయ ఉద్యోగులు వార్డు వాలంటీర్ల విధి నిర్వహణ కు సూచనలు చేశారు. ఆశ కార్యకర్తల తో కూడా మాట్లాడి వారు అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణ సంతృప్తిగా ఉన్నదా అని అడిగారు. అనంతరం కోనాం జలాశయాన్ని సందర్శించారు. ప్రస్తుతం నీటిమట్టం వివరాలు, గతంలో ఎంత నీరు వచ్చినది, గతంలో సంభవించిన పరిస్థితులు ను గూర్చి అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ పర్యటనలో అనకాపల్లి ఆర్డిఓ సీతారామారావు తాసిల్దార్ అంబేద్కర్ తదితర అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణలో తేడా రాకూడదు

శ్రీకాకుళం : ధాన్యం సేకరణలో తేడా రాకూడదని జిల్లా కలెక్టర్ జె నివాస్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జిల్లా మిల్లర్ల తో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ధాన్యం సేకరణకు ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని కలెక్టర్ అన్నారు. ధాన్యం సేకరణలో తేడాలు వచ్చినా, రైతులకు ఇబ్బందులు కలిగినా కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. జిల్లాలో 27 శాతం మేర వర్షపాతం తక్కువగా ఉందని, దాదాపు 20 మండలాలలో కరువు ఛాయలు ఎక్కువగా ఉన్నాయని ఆయన అన్నారు. ఈ సమయంలో ఎటువంటి సమస్యలు ఉండరాదని పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఇకపై రైతుల ఇంటికే ఎరువులు, ఎస్‌ఎంఎస్‌లు

రైతులకు పాయింట్ ఆఫ్ సేల్ (పీఓఎస్) వెర్షన్, ఎస్ఎంఎస్ సర్వీసును బుధవారం కేంద్ర మంత్రులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్సు ద్వారా కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి డీవీ సదానందగౌడ, ఆ శాఖ సహాయ మంత్రి మన్‌సుఖ్ మాండవియా పాల్గొన్నారు. ఇక నుంచి రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బీకే) నుంచి ఎరువులు కొనుగోలు చేసే రైతులకు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందుతుంది. అదే విధంగా ఆ ఎరువులను రైతుల ఇంటికి డోర్ డెలివరీ చేస్తారు. క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. మీతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. నాణ్యతతో కూడిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందించడం వల్ల రైతులు అధికోత్పత్తి సాధించగలుగుతారు. అంతే కాకుండా వారికి సాగు ఖర్చు కూడా తగ్గుతుందన్నారు.

**రైతు భరోసా కేంద్రాలు:**

రైతులకు సాగులో మరింత తోడ్పాటు ఇచ్చే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ, వార్డు సచివాలయాల వద్ద 10,641 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశాం. వాటి నిర్వహణ బాధ్యత కోసం బీఎస్సీ (అగ్రికల్చర్) గ్రాడ్యుయేట్లను వ్యవసాయ సహాయకులు, ఉద్యాన సహాయకులు, ఆక్వా సహాయకులుగా నియమించడం జరిగింది. వ్యవసాయం, అనుబంధ రంగాలలో ఆర్‌బీకేలు అనేక మార్పులకు కేంద్రాలుగా నిల్చాయి. వ్యవసాయంతో పాటు, హార్టికల్చర్, సెరీ కల్చర్, వెటర్నరీ, ఫిషరీస్, సహకార, నీటిపారుదల తదితర రంగాలన్నింటిలోనూ సేవలకు ఒకే వేదికగా ఆర్బీకేలు పని చేస్తున్నాయి. ప్రభుత్వం ధృవీకరించిన నాణ్యతతో కూడిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులతో పాటు, పశు సంవర్థక, మత్స్యసాగుకు అవసరమైన వాటిని కూడా ఆర్బీకేల ద్వారా అందజేయడం జరుగుతోంది.

అత్యాధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు, వారికి అవసరమైన శిక్షణ కూడా ఇచ్చేందుకు ఆర్బీకేలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఏడాది మే 30న ఒకేసారి 10,641 రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించాము. వాటిలో డిజిటల్ కియోస్క్, స్మార్ట్ టీవీ, వైట్ బోర్డు, కుర్చీలు, డిజిటల్ లైబ్రరీతో పాటు, భూసార పరీక్షకు అవసరమైన ఉపకరణాలు ఏర్పాటు చేయడం జరిగింది. రైతులు తమకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను డిజిటల్ కియోస్క్‌ల ద్వారా బుక్ చేసుకుంటే, వారికి 24 గంటల నుంచి 48 గంటలలోగా వాటిని సరఫరా చేయడం జరుగుతుంది. పంటల సాగు, పురుగు మందుల వాడకంపై రైతులకు వీడియోల ద్వారా శిక్షణ ఇచ్చేందుకు స్మార్ట్ టీవీలు ఉపయోగించడం జరుగుతోంది.

**ప్రత్యేక కాల్ సెంటర్:**

ఇంకా ఆర్బీకేల వద్ద ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్‌ను నెం:155251 తో ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సెంటర్‌కు ఇప్పటి వరకు రైతుల నుంచి 46,500 కాల్స్ వచ్చాయి.

**ఆర్బీకేలు-ఈ క్రాపింగ్:**

కోవిడ్ సమయంలోనూ 15 రకాల పంటలకు సంబంధించి 6.9 లక్షల టన్నుల విత్తనాలను 13.64 లక్షల రైతులకు ఆర్బీకేల ద్వారా సరఫరా చేయడం జరిగింది. ఈ%--%క్రాప్ బుకింగ్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 49.14 లక్షల రైతుల పేర్లు, వ్యవసాయం అనుబంధ రంగాలకు సంబంధించి 1.12 కోట్ల ఎకరాలలో సాగు చేస్తున్న పంటల పూర్తి వివరాలు నమోదు చేయడం జరిగింది. ఈ ఖరీఫ్‌కు సంబంధించి కాకతాళీయంగా ఈ-క్రాపింగ్ నమోదుకు ఇవాళే ఆఖరి రోజు కావడం విశేషం.

**ఆర్బీకేల పాత్ర:**

వ్యవస్థలో మరింత పారదర్శకత, సోషల్ ఆడిట్ ద్వారా వివిధ పథకాల లబ్ధిదారుల గుర్తింపు, వివిధ పథకాలలో లబ్ధి పొందిన, పొందుతున్న రైతుల వివరాలను ప్రదర్శించడంలో కూడా ఆర్బీకేలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. మార్కెట్ ఇంటలిజెన్స్, కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)లకు సంబంధించిన సమాచారం అందించడం, రైతుల సందేహాలు తీర్చడంలో కూడా ఆర్బీకేలు పని చేస్తున్నాయి. ఇంకా ధాన్యం సేకరణ కేంద్రాలుగా కూడా ఆర్బీకేలు పని చేయనున్నాయి.

**ఇన్‌పుట్ సరఫరా:**

నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, పశువుల దాణా, పశు గ్రాస విత్తనాలు, చేపల ఫీడ్ తదితర అవసరాలకు సంబంధించి ఆర్బీకేల ద్వారా ఇప్పటి వరకు 2.17 లక్షల ఆర్డర్లు రాగా, 69,561 మెట్రిక్ టన్నులు రైతులకు సరఫరా చేయడం జరిగింది. ఎక్కువగా నగదు లావాదేవీలతో కొనసాగుతున్నప్పటికీ ఆర్బీకేల వద్ద ఆ స్థాయిలో 2.17 లక్షల ఆర్డర్లు రావడం, వాటిపై రైతులకు నమ్మకం చూపుతోంది.

తగిన ధరలో నాణ్యమైనవి సరఫరా చేయడమే అందుకు కారణం. డిజిటల్ పేమెంట్లు కూడా ఆర్బీకేల వద్ద అనుమతిస్తున్నారు. ఇప్పటికే 38 వేల ఆర్డర్లకు డిజిటల్ పేమెంట్లు జరిగాయి. ఖరీఫ్ సీజన్‌లో ఎరువులకు సంబంధించి 2 లక్షల ఆర్డర్లు రాగా, సరఫరా చేయడం జరిగింది.

రైతులకు సాగు పెట్టుబడి:

రైతులకు సాగు పెట్టుబడిగా ఒక్కో కుటుంబానికి ఏటా రూ.13,500. ఇస్తున్నాము. తొలుత ఖరీఫ్ ప్రారంభంలో రూ.7500, ఆ తర్వాత రబీ ప్రారంభంలో మరో రూ,4 వేలు, ఆ తర్వాత సంక్రాంతికి పంటలు చేతికొచ్చే నాటికి మరో రూ.2 వేలు ఇస్తున్నాము. ఆ మొత్తం చాలా మంది రైతులకు ఎంతో ప్రయోజనం కలిగిస్తుంది. ఆర్బీకేల ద్వారా విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల పంపిణీ మాత్రమే కాకుండా, అవి ధాన్యం సేకరణ కేంద్రాల మాదిరిగా కూడా పని చేస్తాయి, ఈ-క్రాపింగ్ పక్కాగా జరుగుతుంది. ఇప్పుడు కొత్తగా ప్రారంభిస్తున్న ఎస్ఎంఎస్ సర్వీస్, ఎరువుల డోర్ డెలివరీ రైతులకు మరింత మేలు చేయనుంది'అని ముఖ్యమంత్రి జగన్ పేర్కొన్నారు.

ఏపీ ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తోంది: డీపీ సదానందగౌడ

'ఏపీలో ఈ సదుపాయాలు కల్పిస్తున్నందుకు ఎంతో సంతోషం. కేంద్రం అమలు చేసే ఏ పథకానికి అయినా ఏపీ చాలా సహకరిస్తోంది. మా ప్రభుత్వం వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తుంది. కోవిడ్ సంక్షోభంలోనూ రైతులకు మేలు చేయడంలో వెనక్కి తగ్గలేదు. పీఎం విజన్ ప్రకారం, కోవిడ్ సమయంలోనూ చక్కగా సేవలందించాం. రాష్ట్రంలో ఇంకా ఎరువులు, పురుగు మందులు కావాలని సీఎం శ్రీ వైయస్ జగన్ పలుమార్లు కోరారు. ఆ మేరకు మేము కూడా సహకరించాము. ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) బాగా సక్సెస్ అయింది. సేవలకు సంబంధించి 65 శాఖల్లో మా శాఖ రెండో స్థానంలో నిలిచిందని నీతి ఆయోగ్ నివేదిక వెల్లడించింది. మా పరిపాలనతో పూర్తి పారదర్శకత, పంపిణీ చేసే ఎరువులో ఎక్కడా అవకతవకలు జరగవు. ఎక్కడా లీకేజీ ఉండదు. రోజు రోజుకూ ఇంకా పక్కాగా సేవలందిస్తున్నాము. ఇవాళ రైతులకు ఎస్ఎంఎస్ సర్వీస్‌తో పాటు, ఎరువుల హెూం డెలివరీ ప్రారంభిస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. ఆ విధంగా మా శాఖ మారుమూల గ్రామాల్లో సైతం సేవలందించనుంది. రైతులకు మేలు చేయడంతో పాటు, ఈ రంగంలో సంస్కరణల విషయంలో ఆంధ్రప్రదేశ్ ఎప్పుడూ ముందంజలో ఉంది. ఇవాళ ఈ రెండింటితో ఆ సేవలు మరింత విస్తరించనున్నాయి' అని అన్నారు.

డ్యాష్ బోర్డుల ద్వారా రైతులకు ప్రయోజనం: మన్‌సుఖ్ మాండవియా

'కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ నుంచి ఇవాళ రెండు మంచి పనులు మొదలవుతున్నాయి. దాదాపు 54 కోట్ల మంది రైతులు దేశంలో ఉండగా, వారి కోసం ప్రత్యేకంగా డ్యాష్ బోర్డు ఏర్పాటు చేశాం. దేశంలో ఎంత ఎరువుల ఉత్పత్తి జరిగింది? ఎంత స్టాక్ ఎక్కడ ఉంది? డిస్ట్రిబ్యూటర్స్ వద్ద ఎంత సరుకు ఉందన్నది ఆ బోర్డు ద్వారా తెలుసుకోవచ్చు. దీంతో పాటు ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) మరో మహత్తర చర్య. రైతులకు నేరుగా సబ్సిడీ చెల్లింపు. దీని వల్ల వారికి ఎంతో మేలు కలుగుతుంది. ఈ చర్యల వల్ల రైతులకు ఇచ్చే ప్రతి పైసా కచ్చితంగా వారికే అందుతుంది. దేశంలోని అన్ని గిడ్డంగులలో ఎరువులు నిల్వ ఉంటాయి. కాబట్టి ఎక్కడా కొరత లేకుండా ఎరువులు అందుతాయి. బుక్ చేసుకున్న తర్వాత కేవలం 72 గంటల్లో ఎరువులు రైతులకు అందించడం నిజంగా అభినందనీయం'అని పేర్కొన్నారు. కార్యక్రమంలో చివరగా రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలు ఎలా పని చేస్తున్నాయన్న దానిపై ఏపీ ఉన్నతాధికారులు వీడియో ప్రదర్శించి చూపారు.

# వారంతా నిర్దోషులే..!

విచారణను సెప్టెంబర్ 30నాటికి పూర్తి చేసి, తీర్పు వెలువరించాలని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానాన్ని సుప్రీంకోర్టు ఇదివరకే ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సీబీఐ కోర్టు నేడు తీర్పును వెలువరించింది. తీర్పు సందర్భంగా సీబీఐ కోర్టు బయట భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఎల్.కె.అద్వాణీ, మురళీ మనోహర్ జోషి వంటి భాజపా అగ్రనేతలు, సంఘ్‌పరివార్ నేతలు, రామాలయ నిర్మాణ బాధ్యతలు చూస్తున్న ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్, ప్రస్తుత ట్రస్ట్ సారథి నృత్యగోపాల్ దాస్, సాధ్వి రితంబర వంటి ప్రముఖులు నిందితులుగా ఉండడంతో ఈ కేసులో తీర్పుపై దేశమంతా ఉత్కంఠగా ఎదురుచూసిన విషయం తెలిసిందే. 16వ శతాబ్దం నాటి మసీదును కూల్చేలా కరసేవకులను ఉసిగొల్పేందుకు వీరు కుట్ర పన్నారని సీబీఐ ఆరోపించింది. అయితే, రాజకీయ ప్రతీకార చర్యలో భాగంగానే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కేసులో ఇరికించిందని, మేము నేరం చేశామనడానికి ఎలాంటి ఆధారం లేదని విచారణలో భాగంగా నిందితులు వాదించారు. సుదీర్ఘకాలం విచారించిన అనంతరం ఆరోపణలు ఎదుర్కొంటున్న వారంతా నిర్దోషులుగా తేలుస్తూ సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం తాజాగా తీర్పు చెప్పింది.

**బాబ్రీ తీర్పును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నా : అద్వానీ**

బాబ్రీ మసీదు కేసులో నిందితులపై మోపిన అభియోగాలను లక్నోలోని సీబీఐ ప్రత్యేక కోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. దీంతో ఎల్‌కే అద్వానీ సహా 32 మందిని కోర్టు నిర్దోషులుగా తేల్చింది. ఈ క్రమంలో ఎల్‌కే అద్వానీ స్పందించారు. బాబ్రీ మసీదు కేసులో సీబీఐ ప్రత్యేక కోర్టు ఇచ్చిన తీర్పును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. ఈ తీర్పు రామజన్మభూమి ఉద్యమం పట్ల తన నిబద్ధతతో పాటు బీజేపీ చిత్తశుద్ధిని తెలియజేస్తుందని అద్వానీ పేర్కొన్నారు. ఈ కేసులో అద్వానీ నిర్దోషిగా ప్రకటించబడటంతో ఆయన నివాసానికి పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ నాయకులు వెళ్లారు. ఇక ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లో పోలీసులు భారీగా మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు.

## ఇదొక అద్భుతమైన నిర్ణయం

అభ్యున్నతికి కార్పొరేషన్లు ఏర్పాటు చేశాం. బీసీలను ఓటు బ్యాంక్‌గానే చూశారు. ఆదరణ పథకం పేరుతో దోచుకు తిన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నాం. మేనిఫెస్టో మా పార్టీకి భగవద్గీత, బైబిల్, ఖురాన్ అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చెప్పారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన తర్వాత ఓటు అడగడానికి ప్రజలు ముందుకు వస్తానని చెప్పారు. చెప్పినట్టుగానే జలకళ పథకాన్ని కూడా ప్రారంభించాం. నీరు-మీరు పథకంలో దోచుకున్న వాళ్లంతా ఇప్పుడు సిగ్గులేకుండా జలకళ మా పథకం అని చెప్పుకుంటున్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఎవరికైనా ఉచితంగా బోర్ వేసిందా ఎవరికైనా ఉచితంగా మోటర్ ఇచ్చిందా రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసిన ప్రభుత్వం మాది. 2004లో అప్పటి వైఎస్సార్ ప్రభుత్వం మాత్రమే మేనిఫెస్టో పథకాలను అమలు చేసింది. వెనుకబడిన వర్గాలు రాజకీయంగా ఎదగడానికి కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చాం. ఆ హామీని అమలు చేస్తూ కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. ఈ ప్రభుత్వంలో మంత్రిగా ఉండటం నాకు గర్వంగా ఉంది.

## కరోనా వైరస్ కట్టడిలో ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలిచింది

పరిస్థితుల్లోనూ చంద్రబాబు నాయుడు అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు కనీస బాధ్యత లేకుండా ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని, ప్రభుత్వ కార్యక్రమాలను భగ్నం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ధ్వజమెత్తారు. ఈ ప్రతిపక్షనేతకు వంతపాడుతూ కొన్ని పత్రికలు అసత్య వార్తలు రాస్తున్నాయని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఆహార శుద్ధి విధానంపై రాష్ట్రస్థాయి సదస్సు ప్రారంభం

అధికారులకు దిశానిర్దేశం చేశారు.

మంత్రి మాట్లాడుతూ.. 'ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రైతులను ఆర్థికంగా బలపరచడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నారు. గ్రామీణ అభివృద్ధి, రైతుల ఉత్పత్తులకు రెట్టింపు ఆదాయం లక్ష్యంగా చేసుకుని ఈ విధానం అమలు చేస్తామని వెల్లడించారు. పంట ఉత్పత్తులకి అదనపు విలువ చేకూర్చడం, వాటి మార్కెటింగ్, వ్యవసాయ, హార్టికల్చర్, డైరీ ఉత్పత్తుల్లో రైతుల అభివృద్ధికి చాలా అవకాశాలు ఉన్నాయి' అని మంత్రి కన్నబాబు తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఒక అగ్రోప్రాసెసింగ్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ ఆలోచన అని వ్యవసాయశాఖ ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ పూనం మాలకొండయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ కమిషనర్ అరుణ్ కుమార్, మత్స్యశాఖ కమిషనర్ కన్నబాబు, ఏపీ సీడ్స్ ఎండీ శేఖర్‌బాబు, ఫుడ్‌ప్రాసెసింగ్ సీఈఓ శ్రీధర్ రెడ్డి, ఇతర హార్టికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

**ఆలయాలపై దాడులు దేశానికి నష్టం : చినజీయర్**

అణచివేయాలని త్రిదండి చినజీయర్ స్వామి కోరారు. దేవాలయ సంపదను ఎవరు నాశనం చేసినా జాతికి, దేశానికి నష్టమేనన్నారు. బుధవారం సింహాచలంలోని సింహాద్రి అప్పన్న ఆలయాన్ని దర్శించుకొనేందుకు వెళ్లిన ఆయన ఇటీవలి కాలంలో ఏపీలో పలు ఆలయాల్లో చోటుచేసుకున్న ఘటనలపై పైవిధంగా స్పందించారు. ఆలయానికి విచ్చేసిన చినజీయర్‌కు ఈవో పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన సింహాద్రి అప్పన్నను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా చినజీయర్ మాట్లాడుతూ.. భక్తుల అవసరాల కోసం అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.

# దశాబ్ధాల పోరాటానికి సీఎం జగన్ పరిష్కారం చూపారు

గిరిజనులు సాగు చేస్తున్న భూమికి రెవిన్యూ పట్టాలు కూడా పంపిణీ చేస్తున్నాం. మొత్తం 3 లక్షల 50 వేల ఎకరాలకు గిరిజనులకు సాగు హక్కు కల్పిస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్దఎత్తున గిరిజనులకు భూ పంపిణీ చెయ్యలేదు. సీఎం జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకుని గిరిజన పక్ష పాతిగా నిలిచారు' అని డిప్యూటీ సీఎం పుష్ప శ్రీవాణి పేర్కొన్నారు.

## విద్యార్థులకు కరోనా సురక్షిత చర్యలపై

# గాజువాక సీఆర్పీఎఫ్ ఆరా



గాజువాక : ఇటీవల ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలల్లో, 9,10వ తరగతుల విద్యార్థులకు సందేహాలు నివృత్తి పేరిట ప్రారంభించిన పాఠ శాలల తరగతి గదులను చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(సీఆర్పీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు సీతారాం సూచన మేరకు గాజువాక ఫోరం సభ్యులు నడుపూరు హైస్కూల్ ను సందర్శించారు. గాజువాక సీఆర్పీఎఫ్ అధ్యక్షుడు రౌతు గోవింద్, ప్రధాన కార్యదర్శి సనపల ఢిల్లీశ్వరరావు, ఉపాధ్యక్షుడు బొడ్డేపల్లి సంతోష్ కుమార్, కార్యదర్శి జ్యోతిరెడ్డి లు అక్కడి విద్యార్థులు, ఉపాధ్యాయుల నుండి భౌతిక దూరం పాటించడం, శానిటైజర్ల వినియోగం, మాస్కులు ప్రభుత్వం నుండి అందిస్తున్నది, లేనిదీ ఆయా వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఫోరం అధ్యక్షుడు రౌతు గోవింద్, ప్రధాన కార్యదర్శి సనపల ఢిల్లీశ్వరరావులు మాట్లాడుతూ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యా బోధన జరిపేటపుడు, సందేహాలు నివృత్తి చేసేటపుడు కరోనా వ్యాధి ప్రబలకుండా విద్యార్థులు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో క్లుప్తంగా వివరించాలని అన్నారు. ప్రాణం కన్నా మిన్న ప్రపంచంలో ఏదీ లేదన్న విషయం,ఉపాధ్యాయులు, పిల్లలు వారి తల్లి దండ్రులు గాని గ్రహించి,జాగ్రత్తలతో అడుగులు వేసి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నెలకొల్పాలని కోరారు. గాజువాక లోని ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలన్నింటిని సందర్శించి కరోనా ఆరోగ్య కిట్లు, సదు పాయాలు కల్పన ఇబ్బం దులు, సేకరి స్తామని, నివేదికను స్థానిక శాసన సభ్యులు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి,రాష్ట్ర విద్యా శాఖ అధికారులకు అందజేస్తామని అన్నారు. ఫోరం ఉపాధ్యక్షుడు బొడ్డేపల్లి సంతోష్, కార్యదర్శి, జ్యోతిరెడ్డి లు మాట్లాడుతూ,తాము ఈ పాఠశాలతో పాటు మరిన్ని పాఠశాలలను సందర్శించినపుడు విద్యార్థులు కరోనా వ్యాధి నుండి ఎలా ఉండొచ్చు,ఎటువంటి చర్యలు తీసుకోవాలో,నివారణ చర్యలు, సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు,వీటిని పరిష్కరించే దిశగా జిల్లా కలెక్టర్,జి ల్లా విద్యాశాఖాధికారి దృష్టికి తీసుకెళతామని, విద్యార్థులకు వెన్నంటి ఉండి మెరుగైన,సంపూర్ణ ఆరోగ్య సదుపాయాలు కల్పించే వరకు విశ్రమించబోమని అన్నారు

## రాష్ట్రస్థాయి పోటీల విజేతలు వీరే

విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ గాంధీ స్మారకనిధి, ప్రకృతి వ్యవ సాయ రచయితల సంఘం(నవ) ల సహకారంతో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల విజేతలను సంఘం రాష్ట్ర సహాయకార్యదర్శి సముద్రాల గురుప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. వ్యాస రచన పోటీలో ప్రథమస్థానాన్ని నరసాపురపు పేటకు చెందిన వానపల్లి లక్ష్మీజ్యోత్స్న, ద్వితీయ స్థానాన్ని రాయచోటికి చెందిన కె.విష్ణువర్ధన్, తృతీయ స్థానాన్ని సంయుక్తంగా విజయనగరంకు చెందిన డి.మేఘన, కవిటికి చెందిన బి.దేవిక సాధించారని తెలిపారు. కవితల పోటీల్లో ప్రథమస్థానాన్ని చీరాలకు చెందిన వడలి రాధాకృష్ణ, ద్వితీయ స్థానాన్ని విజయవాడకు చెందిన మోహన కృష్ణశాంతి, తృతీయ స్థానాన్ని కరీంనగర్‌కు చెందిన నామని సుజనా దేవి సాధించారని ప్రకటనలో పొందుపరచారు.

## విపక్షాలకు దళారులే బాగుపడాలి

# రైతులు కాదు

### బీజేపీ కిసాన్ సీనియర్ నాయకులు కె.వి.రమణ



విశాఖపట్నం : దేశంలో రైతులు బాగుపడాలని సదుద్దేశం లేని ప్రతిపక్షాలు అనవసర ధర్నాలు చేస్తు న్నారని, వ్యవసాయ చట్టాలపై కాంగ్రెస్, ఇతర ప్రతి పక్షాలు చేస్తున్న ఆందోళన పై ప్రధాని నరేంద్ర మోడీ అసహనం వ్యక్తం చేసారు. వీరంతా రైతు లను తప్పు త్రోవ పట్టిస్తు న్నారు అని, వీరికి దళారుల వ్యవస్థే కావాలన్నారు. దళారులే బాగుం డాలి, రైతులు కాదని అని, రైతు తన ఉపకరణాలను పూజిస్తడని, అలాంటి వాటిని వీరు ధర్నాల పేరుతో వాటిని తగలబెట్టి రైతును అవమానిస్తున్నారని ఇండియా గేట్ వద్ద ప్రతిపక్షాలు ట్రాక్టర్ దహనం చేయడం సరికాదని ప్రధాని తీవ్రంగా దుయ్యబట్టారు. రైతు తన పంటను అమ్ముకొనే విధంగా మోడీ ప్రభుత్వం ఇచ్చిన స్వేచ్ఛ ను కాంగ్రెస్ అడ్డుకుంటోందని బిజెపి కిసాన్ సీనియర్ నాయకులు కె.వి.రమణ అన్నారు.

## రైతులు మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు



అచ్యుతాపురం : రైతులు సాగు చేస్తున్న పంటలో మెలకువలు పాటిస్తే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించ వచ్చు నని జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు జి పద్మజ అన్నారు . బుధవారం మండలంలో ఎర్రవరం గ్రామంలో వ్యవసాయధి కారులు నిర్వహిస్తున్న పొలంబడి కార్యక్రమంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ రైతులు పొలంబడి కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయధికారుల సూచనలు పాటిం చాలన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా వరి పంటకు పోటాష్ లోపం, ఆకుముడత పురుగు ఆశించడం గుర్తించి తగు నివారణ చర్యలు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయధికారి విజేత, వ్యవసాయ విస్తరణా ధికారి కె.బి.సూర్యనారాయణ, గ్రామ వ్యవసాయ సహాయకులు లోకేష్, రాజకుమార్, జాస్మిన్, సరిత రైతులు, వాలంటీర్లు, విఆర్‌వి తదితరులు పాల్గొన్నారు.

## గాజువాక శాంతిభద్రతల విభాగం సిఐ సూరినాయుడు బదిలీ



సిఐ సూరినాయుడు

గాజువాక : సౌత్ సబ్ డివిజన్ గాజువాక పోలీస్టేషన్లో లా అండ్ ఆర్డర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సి హెచ్ సూరినాయుడు బదిలీ అయ్యారు. ఈ మేరకు బుధ వారం నగర పోలీస్ అధికారి ఉత్తర్వులు జారీచేసినట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి. గత కొంతకాలంగా సి ఐ గా విధులు నిర్వహిస్తున్న సూరినాయుడు ఆకస్మికంగా బదిలికావడం పై పలు అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. ఏసీబీ దాడులలో లంచం తీసుకుంటూ ఏఎస్ఐ పట్టుబడిన విషయం తెలిసిందే. ఏసీబీ దాడులు జరి గిన మరుసటిరోజు ఈ ఉత్తర్వులు వెలువడడంపై పలు అను మానాలు వ్యక్తమవుతున్నాయి. కనీసం రెండేళ్లయిన విధులు నిర్వహించవలసి ఉండగా ఏడాది కూడా పూర్తి చేయ కుండా బదిలీ కావడం కొస మెరుపు.

కాగా సూరినాయుడు స్థానంలో విశాఖ రేంజ్ లో విధులు నిర్వహి స్తున్న హెచ్. మల్లేశ్వరరావు భాద్యతలు స్వీకరించనున్నట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి.

## బీజేపీ కార్యాలయంలో

# కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రసాదస్కీంపై సమీక్షా సమావేశం



విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పత్రిక విలేఖరుల సమావేశం జరిగింది. విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు ఎం.రవీంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.విష్ణుకుమార్ రాజు ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎం.రవీంద్ర మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రసాద స్కీం లో భాగంగా భారతదేశంలో మొత్తం 13 దేవస్థానాలు ఎంపిక చేయడం జరిగిందని, ఈ పథకంలో భాగంగా గత ప్రభుత్వ హయాం లో శ్రీశైలం దేవస్థానానికి 50 కోట్ల రూపాయలు కేంద్రం నుండి మంజూరు చేయడమైనది, ఇటీవల సింహాచలం దేవస్థానానికి 53 కోట్ల రూపాయలు మంజూరు చేసారని, త్వరలో అన్నవరం దేవస్థానానికి కూడా 40 కోట్ల రూపాయలు మంజూరు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ పథకం ద్వారా దేవాలయాలకు రోడ్లు, మరుగుదొడ్లు, వాణిజ్య సదుపాయాలు ఏర్పాటు చేయడానికి ఎంతగానో ఉపయుక్తమవుతుందని, తద్వారా అక్కడ స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. ఈ పథకం ద్వారా మంజూరు అయిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా ఖర్చు చేయకుండా, ధర్మాచార్యులతో కమిటీ వేసి ఆ కమిటీ కేంద్ర ప్రభుత్వ నిబంధనలను అనుసరించి నిధులను వినియోగించి దేవస్థానాల అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. ఈ సందర్భంగా పి.విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ప్రసాద స్కీం లో భాగంగా శ్రీ సింహాచలం దేవస్థానాన్ని ఎంపిక చేసి 53 కోట్లు మంజూరు చేయడమంటే, సింహాచలం దేవస్థానానికి దేశంలోనే ఒక ప్రత్యేక స్థానాన్ని కల్పించారని అన్నారు. దురదృష్టవశాత్తు కరోనా లాక్ డౌన్ నేపథ్యంలో స్వామివారి సేవకులకు, అర్చకులకు, దేవాలయ సిబ్బందికి సగం జీతాలనే ఇస్తున్నారని, కానీ దేవాదాయ శాఖా మంత్రివర్యులకు మాత్రం ప్రతినెలా 3 వ తారీఖున జీతం అందుతుండటం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఇటీవల బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా దగ్గుబాటి పురందేశ్వరి నియమింపబడిన సందర్భాన్ని వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయి రెడ్డి వక్రీకరించి మాట్లాడటం కాదని అన్నారు.

మన ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడుకి కరోనా సోకిందని తెలిసి ఆయన త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటున్నానని అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మంజూరు చేసిన నిధులతో నిమించిన గృహాలను పేదలకు కేటాయించకుండా తాత్సారం చేస్తుండటం సరికాదని తెలిపారు.ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ఆర్‌కెఎస్ జగపతి, బహదూర్, శివాజీ బుద్ధరాజు, పేరి శ్రావణ్, దాట్ల శ్రీనివాస్ వర్మ పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన

# నియోజకవర్గ ఇంఛార్జ్ ముత్తంశెట్టి మహేష్



భీమునిపట్నం: జివిఎంసి భీమిలి జోన్ ఒకటవ వార్డులో కోవిడ్ -19 సహాయార్థం మల్బార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొండ పేటలో నివసిస్తున్న 150 నిరుపేదలకు బుధవారం నిత్యావసర వస్తువులు నియోజకవర్గ ఇంచార్జ్ ముత్తంశెట్టి మహేష్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు మల్బార్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## ధర్మమే జయించింది : మాజీ ఎమ్మెల్సీ

విశాఖపట్నం : 28 ఏళ్ళ నాటి బాబ్రీ మసీదు కూల్చివేత కేసును రెండేళ్లలో విచారణ పూర్తిచేసి తీర్పు వెలువరించాలని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానాన్ని 2017లో సుప్రీంకోర్టు ఆదేశిం చింది. గత రెండేళ్లగా రోజువారీ విచారణను చేపట్టిన సీబీఐ ప్రత్యేక ధర్మాసనం సుధీర్ఘ విచారణ అనంతరం బుధవారం తీర్పును వెలువరిస్తూ ఈ కేసులో పేర్కొన్న నిందితులపై మోపిన అభియోగాలు నిజం కాదని వారిని నిర్దోషులని నిరూపిస్తూ కేసును కొట్టివేసినందుకు బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పి.వి.చలపతిరావు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లా డుతూ ధర్మమే జయించిందని కొనియాడారు.

## ఆర్ఈసిఎస్ఏఈని అడ్డుకున్న గ్రామస్తులు



అనకాపల్లి : మండలంలోని మామిడిపాలెం గ్రామంతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల్లో అప్రకటిత విద్యుత్ కోతలపై ప్రజలు మండిపడ్డారు. ఈ మేరకు గ్రామంలోకి వచ్చిన ఆర్ఈసియస్ తుమ్మపాల ఏఈ దుర్గాప్రసాద్‌తో పాటు సిబ్బందిని అడ్డుకుని తీవ్ర వాగ్వాదానికి దిగారు. సమస్యను పరిష్కరిచకుండా గ్రామం నుండి వెళ్లనిచ్చేది లేదని భీష్మించుకుని కూర్చున్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ గత నెల రోజులుగా గ్రామంలో సరిగ్గా విద్యుత్ సరఫరా లేక తీవ్ర అవస్థలు పడుతున్నామన్నారు. ఎప్పుడు విద్యుత్ సరఫరా ఉంటుందో ఎప్పుడు పోతుందో అర్థం కాని పరిస్థితులు నెలకొంటున్నా యన్నారు. రోజులు తరబడి విద్యుత్ సరఫరా లేక పోయినా కనీసం సిబ్బంది పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎన్ని ఫిర్యాదులు చేసినా ఫలితం లేకుండా పోయిం దన్నారు. చుట్టు ప్రక్కల ఇండ స్ట్రియల్ సర్వీసులకు నిరాటం కంగా విద్యుత్‌ను సరఫరా చేస్తున్న అధికార్లు ఇళ్లు, వ్యవ సాయ బోర్లకు విద్యుత్‌ను అందించ పోవటవేంటని ప్రశ్నించారు. విద్యుత్ సరఫరా లేక తెల్లవార్లు కంటి మీద కునుకు లేకుండా పోతుందని, చిమ్మచీకటిలో మామిడిపాలెం రోడ్లులో తరచు అధిక సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోయారు. ఇక గ్రామంలో ఉండే అసిస్టెంట్ లైన్‌మెన్ మధ్యానికి బానిసై ఇవరై నాలుగు గంటలూ మత్తులోనే తూగుతున్నాడన్నారు.

ఎన్నిమార్లు సమస్యను విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సమస్యను పరిష్కరించకుండా అధికార్లను గ్రామం నుండి కదలనిచ్చేది లేదని పట్టుబట్టారు.

దీంతో చేసేదేమీ లేక ఏఈ దుర్గా ప్రసాద్ నిత్యం మద్యం మత్తులో ఉంటూ డ్యూటీలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అసిస్టెంట్ లైన్‌మెన్‌పై చర్యలు తీసుకుంటామని గ్రామస్థులకు హామీ ఇవ్వడంతో పాటు నాలుగు గంటలు సిబ్బందితో కలిసి శ్రమించి విద్యుత్ సరఫరాను పునరుద్దరించారు. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాటశాల లో రికార్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించిన ఎస్ ఈశ్వర రావు కి కరోన బారిన పడి గత నెల 22 మరణించారు.

ఈశ్వరరావు కుంటుంబానికి బుధవారం అతని భార్యకి కుమారునికి పాఠశాల ప్రదానోపాధాయులు. సి.హెచ్ చిన సూర్యనారాయణ ముప్పయి ఏడువేల ఐదువందలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో పాటశాల సిబ్బంది పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యను అందించిన ఉత్తమ ఉపాధ్యాయులు సుబ్బారావు



ములగాడ: విలువలతో కూడిన విద్యను అందించి విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దిన ఉత్తమ ఉపాధ్యాయులు సుబ్బారావు మాస్టర్ అని వార్డ్ తెదేపా అధ్యక్షుడు మజ్జిసోమేష్, వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి సర్వసిద్ది శ్రీ లక్ష్మి కొనియాడారు. మల్కాపురం ప్రభుత్వ ప్రాథమి కోన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యా యులుగా విధులు నిర్వహించి బుధవారం పదవీ విరమణ చేసిన సుబ్బారావు దంపతులను మల్కాపురం పాఠశాల వద్ద నిర్వహించిన కార్యక్రమంలో 61వ వార్డ్(పాత49) తెదేపా అధ్యక్షుడు మజ్జిసోమేష్, వార్డ్ తెదేపా కార్పొరేటర్ అభ్యర్థి శ్రీలక్ష్మి లు ఘనంగా సత్కరించారు. శాలువా కప్పి, పూలమాలలు వేసి,పుష్పగుచ్ఛాన్నిచి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మజ్జి సోమేష్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్దుకు ఉత్తమ విద్యను అందించి ఉత్తీర్ణత శాతం పెంచి ఉన్నతాధి కారులు, విద్యార్థుల తల్లిదండ్రుల మన్నలను పొందారని కొనియాడారు ఆయన తీర్చి దిద్దిన విద్యార్థులు నేడు ఉన్నత స్థానంలో ఉన్నారని అన్నారు. సుబ్బారావు మాస్టర్ మాట్లాడుతూ ఉన్నత విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించిన నాడే మనదేశం అగ్రదేశాల సరసన చేరుతుందని అన్నారు. ఉపాధ్యాయులు నేర్పిన విషయా లను విద్యార్థులు క్షుణ్ణంగా నేర్చుకోవాలి అని,అప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకుంటా రని,తద్వారా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సమాజానికి, దేశానికి మంచి గుర్తింపు వస్తుంది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు, ఉపాధ్యాయులు తదితరులు హాజరయ్యారు.

# విజయభాను సంపాదకీయం

## నీటి వాడకంలో నూతనాధ్యాయం

నీటిని కుంటలు, చెరువుల్లోకి మళ్లించడానికి, భద్రంగా నిల్వచేసుకోవడానికి, కాల్వల ద్వారా పంట పొలాలకు మళ్లించడానికి మాత్రమే ప్రభుత్వాలు కొంత డబ్బు ఖర్చుచేసేవి. రైతులు చెల్లించాల్సిన నీటి తీరువా (పన్ను) నామమాత్రంగా ఎకరానికి వందో, రెండు వందలో ఉండేది. అందుకే రైతాంగానికి నీటి విలువ ఏమిటో తెలిసేది కాదు. రాజకీయ పలుకుబడితో లేదా రైతుల ఒత్తిడితో అధికారులు కూడా నిబంధనలు పక్కనపెట్టి కాల్వలకు కావలసినంత నీటిని డిస్ట్రిబ్యూటర్ల ద్వారా విడిచిపెట్టేవారు.

నీటి వినియోగంలో సరైన నియమాలు లేనప్పుడు తమ పొలాల దిగువ నుంచి కాల్వల్లో నీరు ప్రవహిస్తుంటే ఎగువ భూముల రైతులు డీజిల్ మోటర్లతో కాల్వలలో నుంచి నీటిని తోడిపోసుకోవడం సర్వసాధారణం. దీంతో కాల్వ చివరి భూములకు, ప్రాజెక్టు అంచనా ఆయకట్టులో కనీసం సగభాగానికి కూడా నీరందక రైతులు ఇబ్బందులు పడటం అన్ని ప్రాజెక్టులలోనూ చూడవచ్చు. ఆయకట్టు పరిధిలో మెట్ట పంటలు (ఇరిగేటెడ్ డ్రై) నిర్ణీత విస్తీర్ణంలో పండించాలని ప్రతి ప్రాజెక్టు రిపోర్టులోనూ ఉంటుంది. కానీ కాల్వల్లో నీరు వస్తుంటే అదే భూమిలో మెట్ట పంటలు పండించిన రైతులు కూడా ప్రభుత్వ ఆదేశాలను, వారి సంప్రదాయాన్ని పక్కనబెట్టి వరి, చెరువు వంటి మాగాణి పంటలను పండిస్తున్నారు. కాల్వ చివరి ఆయకట్టుకు నీరు పారకపోవడానికి ఇదొక ముఖ్య కారణం.

1980 దశకంలో ప్రపంచబ్యాంకు వివిధ దేశాల్లోని నీటి పారుదల ప్రాజెక్టులపై సర్వే నిర్వహించింది. 'డ్యాం'ల నిర్మాణంలో భారతదేశం అత్యుత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ప్రపంచంలోనే అగ్రశ్రేణిలో ఉంది. కానీ సమర్థంగా నీటిని వినియోగించుకోవడంలో ప్రపంచంలోని చాలా చిన్నదేశాల కన్నా వెనుకబడి ఉంది. ప్రాజెక్టు నీటి వినియోగ సామర్థ్యంలో కనీసం మూడోవంతు ఆయకట్టుకు కూడా నీరందించలేకపోతున్నామని, పనితీరు మెరుగుపర్చుకోవడానికి 'భూమి మరియు నీటి నిర్వహణా సంస్థ'లను ప్రారంభించాలని, అవసరమైన ఆర్థిక సహకారాన్ని అందిస్తామని ప్రపంచ బ్యాంకు సూచించింది. కేంద్ర ప్రభుత్వం ప్రపంచబ్యాంకు, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 16 రాష్ట్రాలలో ఈ సంస్థలు ఏర్పడినవి. మన రాష్ట్రంలో అలా ఆవిర్భవించిందే 'వాలంతరి' (వాటర్ అండ్ ల్యాండ్ మేనేజ్‌మెంట్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్). రాజేంద్రనగర్‌లో ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ హిమాయత్‌సాగర్ క్రింద నెలకొల్పిన 'ఇంజినీరింగ్ రీసెర్చ్ లాబొరేటరీ'కి చెందిన సుమారు 440 ఎకరాలలో నుంచి 237 ఎకరాలను 'వాలంతరి'కి ప్రభుత్వం కేటాయించింది. సమైక్య పాలకుల నిర్లక్ష్యం వలన కేవలం 46 ఎకరాలను మాత్రమే వాలంతరి ఉపయోగించుకుంటున్నది.

ఆంధ్రులది ఆరంభ శూరత్వమనే నానుడికి వాలంతరి చక్కగా సరిపోతుంది. ఆరంభంలో దేశంలోనే అత్యుత్తమ నైపుణ్యాన్ని కనబర్చిన వాలంతరి ప్రపంచ బ్యాంకు, కేంద్ర ప్రభుత్వ అధికారుల మన్ననలు పొంది ఇతర 'వాల్మి' (వాటర్ అండ్ ల్యాండ్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్స్) సంస్థలకు ఆదర్శంగా నిలిచింది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి లక్ష్యాలను గాలికివదిలి కేవలం ట్రైనింగ్ సంస్థగా మిగిలింది. ఈ సంస్థ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్‌గా రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవహరిస్తారు.

జల వనరుల శాఖ పునర్నిర్మాణంలో భాగంగా 'వాలంతరి'కి పూర్వ వైభవం తేవాలనే సంకల్పంతో సంస్థ యాజమాన్యం పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. జల వనరుల రంగంలో ప్రభుత్వం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ప్రతి నీటి బొట్టును సమర్థంగా సాగు కోసం వినియోగించడం. గతంలో నాగార్జునసాగర్ నీటి వినియోగ సామర్థ్యాన్ని (వాటర్ యూజ్ ఎఫిషియెన్సీ) అంచనా వేయగా కేవలం 32-33 శాతానికి మించి లేదని నిపుణులు తేల్చిచెప్పారు. ఇటీవల ఎలిమినేటి మాధవరెడ్డి ఎస్.ఎల్.బి.సి. ప్రాజెక్టు నీటి వినియోగ ఎఫిషియెన్సీని వాలంతరి అంచనా వేయగా మూడో వంతు ఆయకట్టుకు కూడా నీరందడం లేదని తేటతెల్లమైంది.

నీటి పారుదల శాఖ ఇంజినీర్లకు, ఆయకట్టు రైతులకు మధ్య సత్సంబంధాలుంటే సాగునీటి సమస్యలను సులభంగానే పరిష్కరించవచ్చునని విశ్రాంత చీఫ్ ఇంజినీర్ సానా మారుతి నిజాంసాగర్‌లో నిరూపించారు. ఆయన అర్ధరాత్రి దాకా పంట కాల్వలపై పర్యటిస్తూ చివరి ఆయకట్టు దాకా పొలాలకు 'వార బంది' పద్ధతిలో నీరిస్తూ ఒక్క టీఎంసీతో 16 వేల ఎకరాల్లో వరి, చెరుకు పంట లు పండించడంలో దేశంలోనే సరికొత్త రికార్డును నెలకొల్పారు. ఆయన అనుభవా న్ని అధ్యయనం చేసిన 'వాలంతరి' శిక్షణ పొందుతున్న ఇంజినీర్లకు తక్కువ నీటితో అధిక విస్తీర్ణంలో పంటలు ఎలా పండించాలో మెళకువలను బోధిస్తున్నది.

# ఆర్.కె బీచ్ తరహాలో భీమిలి బీచ్ అభివృద్ధి



భీమునిపట్నం:. జీవీఎంసీ భీమిలిజోన్ లో పనులు వేగవంతం చేయాలని పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు(అవంతి) అధికారులను ఆదేశించారు. మంగళవారం భీమిలి క్యాంపు కార్యాలయం లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మేరకు భీమిలి చిన్న బజార్ వద్ద ఉన్న ఆర్.టి.సి కాంప్లెక్స్ ను ప్రారం భించాలని అధికారులకు సూచించారు. అదే విధంగా బీచ్ రోడ్డు విస్తరణ లో భాగంగా ఆర్.కె బీచ్ తరహాలో భీమిలి బీచ్ పార్క్ నుండి భీమిలి బీచ్ రోడ్డు బీసీ హాస్టల్ వరకు పర్యటకంగా అభివృద్ధి చేయాలనే అదే విధంగా భీమిలి జీవీఎంసీ వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని చెప్పారు.. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు. మైల పల్లి షన్ముఖరావు, చిల్లా కరుణా కర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, అల్లిపిల్లి .నరసింగరావు, కొప్పల రమేష్, గుండాసు మధు నాయుడు, అప్పికొండ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరులో రాష్ట్ర హెూంశాఖ మంత్రి మేకతోటి సుచరిత మీడియా సమావేశం




గుంటూరు : వైసీపీ పాలనలో దళితులపై దాడులు జరుగుతున్నాయి అని రాష్ట్ర ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు తన స్వార్ధ రాజకీయాల కోసం అసత్య ఆరోపణలు చేస్తున్నారు అని రాష్ట్ర హెూంశాఖ మంత్రి మేకతోటి సుచరిత మండిపడ్డారు.నేడు గుంటూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హెూంమంత్రి సుచరిత మాట్లాడారు. జడ్జి రామకృష్ణ సోదరుడుపై దాడికి పాల్పడిన ప్రతాప్ రెడ్డి తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తి అని ఫొటోలు,వీడియోలను హెూంమంత్రి సుచరిత బయట పెట్టారు. జడ్జి సోదరుడు తన కారుకి దారి ఇవ్వలేదనే ప్రతాప్ రెడ్డి దాడి చేశాడు అని సుచరిత తెలిపారు.దళితుల్లో ఎవరైనా?పుట్టాలి అనుకుంటారా?అని మాట్లాడినా?చంద్రబాబుకు దళితుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని హెూంమంత్రి సుచరిత స్పష్టం చేశారు.హత్య కేసులో కొల్లు రవీంద్రను సాక్షాలతో అరెస్ట్ చేస్తే బీసీలపై అక్రమ కేసులు అంటూ టిడిపి ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేసింది అన్నారు.వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలా ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీలకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది అని తెలిపారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలను కూడా సీఎం జగన్ అమలు చేస్తున్నారు అని చెప్పారు. జల కళ ద్వారా చిన్న,సన్నకారు రైతన్నల పొల్లాలో బోర్లు వేయటం జరుగుతుంది అన్నారు. పోలీసులు తప్పు చేసినా చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నాం అని చెప్పారు.మహిళపై,చిన్నారులపై,దళితులపై దాడి చేస్తే వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. గతంలో చంద్రబాబు అధికారులను బెదిరించి పరిపాలన చేసారని తమ ప్రభుత్వంలో ఆ విధానం లేదన్నారు. కులాలు, మతాలు, ప్రాంతాలకు,రాజకీయాలకి అతీతంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది అని చెప్పారు.ప్రజలకు ఇంత మేలు చేస్తున్న ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తే అది చంద్రబాబుకే నష్టం అని హెూంమంత్రి సుచరిత పేర్కొన్నారు.

# ప్రొఫెసర్ బాబీ వర్ధన్ సాహితీ సేవలో పునీతులు కావాలి




విశాఖ సిటీ: ఉత్తరాంధ్ర జర్నలిస్ట్స్ ఫ్రంట్ (యూ.జె.ఎఫ్ )ఆధ్వర్యంలో ఏ. యూ జర్నలిజం విభాగాధిపతి ప్రొఫెసర్ పీటా బాబివర్ధన్ ను ఘనంగా సత్కరించారు. బుధవారం ఆచార్య బాబివర్ధన్ పదవీ విరమణ సందర్భంగా ఆయన చాంబర్ లో జరిగిన సత్కార కార్యక్రమం లో యు. జె. ఎఫ్ అధ్యక్షులు డాక్టర్. ఏం.ఆర్. ఎన్ వర్మ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కు అనుగుణంగా ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ జర్నలిస్ట్ లు గా తీర్చిదిద్దిన ఘనత ఆచార్య బాబివర్ధన్ కు దక్కుతుందన్నారు. పదవీవిరమణ అనంతరం ఆయన సమాజ సేవలో.. సాహితీ సేవలో పునీతులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఆచార్య బాబివర్ధన్ చేతులు మీదుగా యూ. జె. ఎఫ్ హ్యాండ్ బుక్ ఆవిష్కరణ జరిగింది. కార్యక్రమం లో యూ. జె. ఎఫ్ ప్రతినిధులు హరనాథ్, సత్యనారాయణ, మురళీ, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సమకాలీనం

# అనర్హులకు అందలమివ్వరాదు

ఒక పని చెయ్యాలంటే ఆ పని చేసేవారికి దానిని పూర్తి చేసే శక్తిసామర్థ్యాలు వుండాలి. అంటే వారు ఆ పని చెయ్యడానికి అర్హులైయుండాలి. ప్రతి ఉద్యోగానికీ ఒక అర్హతను నిర్ణయిస్తారు. కాబట్టి వారు ఆ ఉద్యోగానికి సరిపోతారో లేదో, పని సరిగ్గా చెయ్యగలరా అనేవి పరీక్షించి వారికి ఆ ఉద్యోగం కేటాయిస్తారు. కానీ ఏం చేస్తాడో తెలియకుండా పొందే ఉద్యేగమే రాజకీయ పదవులు, ఒక ప్రజా ప్రతినిధిని మనం ఎన్నుకుంటే అతను ఏం చేస్తాడో తెలియదు. కాబట్టి మనం రాజకీయ నాయకులను ఎన్నుకునేటప్పుడు వారి అర్హతలను గుణగణాలను పరిశీలించి ఎన్నుకోవాలి. కానీ నేడు అధికారంలో, చట్టసభలలో ఉన్న వారిలో సగానికి సగం మంది నేరచరిత్ర కలిగిన వారే. వారు చట్టసభలో కూర్చున్నా తమ సహజ గుణాన్ని వీడకుండా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. అటువంటి అనర్హులను అందలమెక్కిస్తే మన దేశప్రగతి ప్రశ్నార్థకంగా మారుతుంది. వారు పంచే డబ్బుకీ, పోసే మద్యానికి తలొగ్గి ఓటు వేస్తే అయిదు సంవత్సరాల పాటు వారు మనతో చెలగాటమాడతారు. కాబట్టి మంచివారిని రాజకీయాలలో ప్రోత్సహించాలి. అనర్హులకు అందలమివ్వరాదని ఓ శతకకవి ఇలా వ్రాశాడు.

'కనకపు సింహాసనమున
శునకము గూర్చుండబెట్టి శుభలగ్నమునన్
వొనరగ చట్టము గట్టిన
వెనుకటి గుణమేల మాను వినరా సుమతీ'

కవితా రచన:
వడ్లమాని అన్నపూర్ణ

# పంచాంగం

మాసం : అధిక ఆశ్వయుజ ; తిథి : పూర్ణిమ రా.1.14; ఉ.భా.తె.5.49; వ.వ.2.02ల 3.48.

గురువారం 01-10-2020

**మేషం** : మీ శత్రువులే మీకు మిత్రులై సహాయ, సహకారాలను అందిస్తారు. కీలకమైన వ్యవహారాల్లో తీసుకున్న నిర్ణయాల వల్ల కష్టనష్టాలు ఎదుర్కొంటారు. వాహనం నడుపుటలో మెలకువ అవసరం. **వృషభం** : ప్రముఖులు, సన్నిహితుల కలయిక సాధ్యంకాదు. నిరుద్యోగయత్నాలు ఓ కొలిక్కి వస్తాయి. క్రయ విక్రయాలు సామాన్యం. మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. ఆత్మీయులకు విలువైన బహుమతులు అందిస్తారు. ఉద్యోగస్తులు ఎదురుచూస్తున్న ప్రమోషన్ అందుకుంటారు. **మిథునం** : అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగానైనా సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. ఎగుమతి, దిగుమతి వ్యాపారస్తులకు, జాయింటు వ్యాపారస్తుల శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. గతంలో విడిపోయిన భార్యాభర్తలు తిరిగీ కలిసే అవకాశం ఉంది. నిత్యావసర వస్తు స్టాకిస్టులకు లాభదాయకం. **కర్కాటకం** : మీ సంతానం భవిష్యత్ గురించి కొత్త కొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. ఉద్యోగం చేయు స్త్రీలకు దూరప్రాంతాలకు బదిలీలు అవుతాయి. శస్త్ర చికిత్స చేయునప్పుడు వైద్యులకు ఏకాగ్రత అవసరం. కార్మికులకు, ప్రైవేటు సంస్థలందు పనిచేసే క్రింది ఉద్యోగస్తులకు తగిన గుర్తింపు లభిస్తుంది. **సింహం** : సోదరీ, సోదరుల మధ్య ఆస్తి విషయాల గూర్చి తగాదాలు రావచ్చు. ప్రముఖుల ద్వారా ఉద్యోగస్తులు కొత్త పనులు చేపడతారు. కుటుంబంలో ఒకరి ధోరణి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. నూతన వ్యాపారాలు ప్రారంభించేందుకు అనువైన సమయం. కోర్టు వ్యవహారాలు వాయిదా పడుట మంచిది. **కన్య** : నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లకు ఓర్పు, నేర్పు ఎంతో ముఖ్యం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఇతరులను అతిగా విశ్వసించటం వల్ల నష్టపోయే ప్రమాదం ఉంది జాగ్రత్త వహించండి. బంధుమిత్రులతో కీలకమైన విషయాలు చర్చలు జరుపుతారు. ఖర్చులు ప్రయోజనకరం. **తుల** :కొన్ని ముఖ్యమైన విషయాల్లో పట్టువిడుపు ధోరణితో వ్యవహరించటం మంచిది. వైద్యులకు ఒత్తిడి, ఇంజనీరింగ్‌లకు సంతృప్తి, ప్లీడర్లకు చికాకులు తప్పవు. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక వ్యాపారులకు మందకొడిగా ఉంటుంది. పారిశ్రామిక, కార్మిక సంబంధ బాంధవ్యాలు మెరుగవుతాయి. **వృశ్చికం** : ఉత్తర ప్రత్యుత్తరాలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వృత్తి, వ్యాపారులకు ఆశించినంతగా పురోభివృద్ధి ఉండదు. ఉద్యోగస్తులు పదోన్నతి కోసం చేసే యత్నాలు కొంతవరకు సఫలం అవుతాయి. ప్రయాణాలు, ఇతర కార్యక్రమాలు వాయిదా పడతాయి. నిరుద్యోగులు ఉద్యోగాలకై చేయు ప్రయత్నాలు ఆశాజనకంగా సాగుతాయి. **ధనుస్సు** : స్త్రీలకు అలం కరణలు, విలాస వస్తువుల మీద మక్కువ పెరుగుతుంది. ఉద్యోగస్తులు తోటివారి నుండి ఆహ్వానాలు అందుకుంటారు. ఒక ముఖ్య విషయమై న్యాయసలహా పొందవలసి వస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి శుభదాయకం. ప్రైవేటు సంస్థల్లోని వారికి ఊహించని మార్పులు సంభవిస్తాయి. ప్రేమికులు శుభవార్తలు వింటారు. **మకరం** :గృహంలో మార్పులు, చేర్పులకై చేయు ప్రయత్నాలు వాయిదా పడతాయి. కుటుంబీకుల ఆరోగ్యంలో శ్రద్ధ వహిస్తారు. ఒక విషయంలో మీ జీవిత భాగస్వామి సలహా పాటించటంవల్ల కలసి రాగలదు. ఉపాధి పథకాల దిశగా నిరుద్యోగుల ఆలోచనలు ఉంటాయి. విదేశీయాన యత్నా లలో ఆటంకాలు తొలగిపోగలవు. పరోపకారానికి పోయి సమస్యలు తెచ్చు కోకండి. **కుంభం** :ఉద్యోగస్తులు అధికారులతో ఏకీభవించలేరు. ఏజెంట్లకు, బ్రోకర్లకు పురోభివృద్ధి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్ల విషయంలో ప్రతికూలతలు, చికాకులు ఎదురవుతాయి. **మీనం** : మిత్రుల నుండి ఒక ముఖ్య సమాచారం అందు కుంటారు. విద్యార్థినులు పట్టుదలతో శ్రమించిన సత్ఫలితాలు సాధించగలరు. క్రయవిక్రయాలు సామాన్యం. కొత్త కొత్త వ్యాపార రంగాలపట్ల ఆసక్తి పెరుగు తుంది. ముఖ్యుల గురించి ధనం వెచ్చిస్తారు.

# జనతా బజార్లలో తప్పనిసరిగా ఫ్రీజర్లు ఉండాలి



అమరావతి : తమ పంటలు అమ్ముకోవడంలో ప్రభుత్వం రైతులకు సహాయకారిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వం ఖరారు చేసే కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు ఎక్కడా పంట కొనుగోలు జరగకూడదని అధికారులను ఆదేశించారు. వీలుంటే ఇంకా ఎక్కువ ధరకు కొనుగోలు జరిగేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు, మద్దతు ధరలపై ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన ఈ సమావేశంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాట్లాడుతూ.. రైతులకు ఏ విధంగా కూడా నష్టం జరగకూడదని, రైతుల విషయంలో రాజీ పడొద్దని అన్నారు. రైతుల ఉత్పత్తులకు మార్కెట్‌లో పోటీ ఏర్పడాలని తెలిపారు. తద్వారా రైతులకు మెరుగైన ధర రావాలని, ఇదీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందుకోసం అవసరమైతే ప్రభుత్వం ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేసి, మార్కెట్‌లో పోటీ ఏర్పడేలా చేస్తుందన్నారు. గత ఏడాది రైతులకు కనీస గిట్టుబాటు ధర రావాలని దాదాపు రూ.3200 కోట్లు కేటాయించిన ప్రభుత్వం పలు పంటలు కొనుగోలు చేసిందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కోసం మరో రూ.11,500 కోట్లు ఖర్చు చేసిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చెప్పిన దాని కన్నా ఎక్కువ కేటాయించి పంటలు కొనుగోలు చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ ఏడాది కూడా రూ.3300 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయడం జరిగిందని, పండించిన పంటకు గిట్టుబాటు ధర రాదన్న బెంగ రైతులకు అస్సలు రావొద్దని అన్నారు. పంటలకు ముందుగానే ధరలు ప్రకటిస్తామని చెప్పామని, ఆ మేరకు రేపు (అక్టోబరు1) పంటలకు కనీస మద్దతు ధరలు (ఎంఎస్‌పీ) ప్రకటించబోతున్నామని వెల్లడించారు. అంతే కాకుండా తప్పనిసరిగా ఆ ధరలు రైతులకు దక్కేలా చూస్తామన్నారు. కనీస ధర లేక ఏ ఒక్క రైతు కూడా నష్టపోకూడదని, అదే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

జనతా బజార్లు:

రైతుల ఉత్పత్తులకు గ్రామాల్లో కూడా మార్కెటింగ్ సదుపాయం కల్పించడం కోసం జనతా బజార్లు ఏర్పాటు చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఆ బజార్లలో తప్పనిసరిగా ఫ్రీజర్లు ఉండాలని, రైతుల ఉత్పత్తులకు మంచి మార్కెటింగ్ కోసం ఇప్పటికే ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్న రిలయెన్స్, ఐటీసీ, పీ అండ్ జీ, హిందుస్తాన్ లీవర్ వంటి సంస్థలను కూడా జనతా బజార్లలోకి తీసుకురావాలని ఆదేశించారు. వీలైనంత త్వరగా జనతా బజార్లతో పాటు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం చేసే ప్రతి పని రైతులకు మేలు చేసే విధంగా ఉండాలన్నారు. వారు ఎక్కడా నష్టపోకుండా చూడాలని సీఎం జగన్ ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రి కె కన్నబాబు, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య, మార్కెటింగ్ కమిషనర్ పీఎస్ ప్రద్యుమ్న, మార్కెటింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి వై.మధుసూధన్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# నేటి నుండి సాయంత్రం 6 గంటల వరకు

శ్రీకాకుళం : శ్రీకాకుళంలో గురువారం నుండి సాయంత్రం 6 గంటల వరకు వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు అనుమతిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె నివాస్ చెప్పారు. ఈ మేరకు బుధ వారం ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లాలో ముఖ్యంగా శ్రీకాకుళం పట్టణంలో కరోనా వ్యాప్తి అధికంగా ఉండటంతో వ్యాపార కార్యకలాపాలు మధ్యాహ్నం ఒంటి గంట వరకు, అనంతరం మూడు గంటల వరకు అనుమతించామని చెప్పారు. అయితే కేసులు కొంత తగ్గుముఖం పట్టడం జరిగిందని, వ్యాపార కార్యకలాపాలను సాయంత్రం 6 గంటల వరకు పొడిగించడం జరిగిందని పేర్కొన్నారు. అధికార యంత్రాంగం తీసుకున్న చర్యలు, ప్రజలు అప్రమత్తంగా ఉండటంతో కేసులు తగ్గుముఖం పట్టాయని గమనించాలని సూచించారు. ప్రజలు జాగ్రత్తలు తీసుకోకపోవడం వలన కరోనా వ్యాప్తి పెరుగుటకు అవకాశాలు ఉంటాయని గ్రహించాలని సూచిస్తూ వీలైనంత వరకు ఇళ్ళ వద్దకే పరిమితం కావాలని, అవసరం ఉన్నప్పుడు మాత్రమే బయటకు రావాలని కోరారు. బయటకు వచ్చే వ్యక్తులు విధిగా మాస్కును ధరించాలని, శానిటైజర్ వినియోగించాలని, భౌతిక దూరం పాటించాలని పిలుపునిచ్చారు.

దుకాణదారులు కరోనా నియంత్రణ చర్యలు పక్కాగా చేపట్టాలని ఆయన ఆదేశించారు.

# 8 నిముషాలలో కొత్త రైస్‌కార్డు జారీ




పెద్దాపురం : బియ్యం కార్డుకు అర్హులైన వారికి వెంటనే బియ్యం కార్డు మంజూరు చేయాలన్న మన ప్రియతమ ముఖ్య మంత్రి వారి కోరిక మేరకు పెద్దాపురం పట్నంలో 10 వ సచివాలయంలో పెద్దాపురం బి. శ్రీదేవి తహసీల్దార్ పర్యవేక్షణలో 8 నిముషాలలో పెద్దాపురం నకు చెందిన పారాది సురేఖ, శీలం అన్నవరం ఇద్దరు మహిళలకు ఎనిమిది నిమిషాలలో లో రేషన్ కార్డు మంజూరు చేసిన లబ్ధిదారులకు తహశీల్దారు కార్డులను అంద జేశారు. ఈ సందర్భంగా ఇద్దరు మహిళలు ఆనందంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

తహశీల్దార్ శ్రీదేవి మాట్లాడుతూ తూ.గో జిల్లాలో లో మొట్టమొదటిసారిగా ఎనిమిది నిమిషాలలో రేషన్‌కార్డు అందించిన సచి వాలయం సిబ్బందిని తహశీల్దార్ బి.శ్రీదేవి, కమిషనర్ రాజశేఖర్ అభినందనలు తెలియ జేశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు డేగపాటి పాపకి ఘనసన్మానం




అచ్యుతాపురం : మండలంలో కడపాలెం ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డేగపాటి పాప పదవి విరమణ చేసిన సందర్భంగా బుధవారం యుటిఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు.

ఉద్యోగ విరమణ చేసిన డేగపాటి పాపను యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయినిలు ఘనంగా శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో...

యుటిఎఫ్ మండలశాఖ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు, ప్రధాన కార్యదర్శి సబ్బారపు నూకరాజు, జిల్లా సహాధ్య క్షురాలు వి శ్రీలక్ష్మి, సుభాషిణి, జి ఎస్ ప్రకాశ్, సూర్యలక్ష్మి, సత్యనారాయణ, ప్రేమలత, సలోమి, యాని, సూదర్శిని కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ప్రల్లా శ్రీనివాసరావుని నియమించిన శుభ సందర్భంగా, గాజువాక ఆయన పార్టీ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాభిందనలు తెలియచేస్తున (27వవార్డు పాత) 31వ వార్డ్ మాజీ కార్పొరేటర్, సాయి పూజ ఫౌండేషన్ ఛైర్మన్ వాన పల్లి రవికుమార్, వార్డ్ కార్యదర్శి సారిపల్లి మహేష్, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి సనపల పాండురంగ రావు, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి దాసాన సత్యనారాయణ తదితరులు.

## మినరల్ వాటర్ ట్యాంక్‌లను సద్వినియోగం చేసుకోవాలి

### బీజేపీ మండల అధ్యక్షులు అప్పలరాజు



వాటర్ ట్యాంక్‌లు ప్రారంభిస్తున్న దృశ్యం

కొయ్యూరు : మినరల్ వాటర్ ట్యాంక్‌లను సద్వినియోగం చేసుకోవాలని కొయ్యూరు మండలం బిజెపి అధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు అన్నారు. బుధవారం కొయ్యూరు మండలం అంతాడ పంచాయతీ పరిధిలోని గంపరాయి, ఎద్దు మామిడి గ్రామాలలో మినరల్ వాటర్ ట్యాంక్‌లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ కలుషిత నీరు తాగి అనారోగ్యం బారిన పడకుండా ఈ శుద్ధి చేసిన నీరును తాగాలన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రీమల చంద్రావు, మంగతల్లి రమణ, నూకరాజు దేముడు, వీరబాబు, వాని నాయకులు పాల్గొన్నారు.

## కొయ్యూరు తహశీల్దార్‌గా తిరుమలరావు బాధ్యతలు



కొయ్యూరు : కొయ్యూరు మండల నూతన తహశీల్దార్‌గా సిహెచ్.తిరుమలరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన తహశీల్దార్ శ్రీధర్‌ను గూడెం బదిలీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ తిరుమలరావు మాట్లాడుతూ రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. దీనికి అందరూ సహకరించాలన్నారు.

# వైఎస్సార్ జలకళ రైతుకు ఒక వరం

### - రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి - ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు



అనకాపల్లి ఎంపీ తో కలిసి రిగ్ బోర్ యంత్రాన్ని ప్రారంభించిన విప్ బూడి

దేవరాపల్లి : వైఎస్సార్ జలకళ (ఉచిత బోర్లు)ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం విప్ బూడి ముత్యాలనాయుడు అన్నారు. ఈ పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభించారని తెలిపారు.బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో అర్హులైన రైతులందరికీ వ్యవసాయ బోర్లు వేయనున్నారన్నారు. 'వైఎస్ఆర్ జలకళ' కోసం ప్రభుత్వం రూ.2,340 కోట్లు ఖర్చుచేయబోతుందని, దీని ద్వారా 5 లక్షల ఎకరాలకు ఉచిత బోర్ల ద్వారా సాగునీరు అందించనుందని తెలిపారు. రైతు కోసం మరో అడుగు ముందుకు వేశామన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో అర్హులైన రైతులందరికీ ఉచిత బోర్లు ద్వారా వారి మెట్ట భూములకు సాగు నీరు అందించడమే లక్ష్యంగా వైఎస్సార్ జలకళ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. శాస్త్రీయంగా భూగర్భ జల సర్వే అనంతరం బోరు వేసే ప్రాంతాన్ని గుర్తిస్తారని తెలిపారు. రాష్ట్రంలోని రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. పారదర్శకత కోసం ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్ అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. దరఖాస్తు నుంచి బోర్ డ్రిల్లింగ్ వరకు ఎప్పటికప్పుడు రైతుకు సమాచారం అందుబాటులో ఉండే విధంగా దీనిని రూపొందిస్తామని తెలిపారు.

ఇక పథకాన్ని ఉపయోగించుకోవాలనుకున్న రైతన్నలు తమ పరిధిలోని వాలంటీర్ల ద్వారా.పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ కార్డు కాపీతో గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే ఆన్‌లైన్‌లోనూ అప్లై చేసుకునే వీలు ఉందన్నారు. బోరు డ్రిల్లింగ్ వేసేముందు రైతు పొలంలో హైడ్రో జియోలాజికల్, జియోఫిజికల్ సర్వే నిర్వహిస్తారు. ఆ తర్వాతే బోర్లు వేస్తారు. అయితే, ఈ పథకంలో లబ్ధి పొందాలనుకునే రైతుకు కనిష్టంగా 2.5 ఎకరాలు, గరిష్టంగా 5 ఎకరాల లోపు భూమి ఉండాలి. ఒకవేళ లేకపోతే రైతులకు అంత భూమి లేకపోతే పక్కనే ఉన్నవారితో కలిసి బోరు వేయించుకునే అవకాశం కల్పించారు. అంతేకాదు ఆ భూమిలో అంతకు ముందు ఎలాంటి బోరు బావి నిర్మాణం చేపట్టి ఉండకూడదు. దీనికి సంబంధించిన సమాచారం అప్డేట్స్ సదరు రైతుకు ఫోన్ ఎస్ఎంఎస్ ద్వారా ఎప్పటికప్పుడు అందిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 1.62 కోట్ల హెక్టార్ల భూమి ఉంది. అందులో 22.6 శాతం అటవీ ప్రాంతం కాగా, మరో 12.6 శాతం వ్యవసాయేతర అవసరాలకు వినియోగిస్తున్నారు. ఇక మిగిలిన భూమిలో నికరంగా వ్యవసాయానికి అందుబాటులో ఉన్న ప్రాంతం 60.48 లక్షల హెక్టార్లు. ఇది 37.1 శాతంగా ఉంది. సాగుబడిలో ఉన్న భూమిలో కాలువల ద్వారా నీటి లభ్యత ఉన్న ప్రాంతం సుమారు 47 శాతం. 42.5 శాతం భూములకు బోరు బావులు ఆధారంగా ఉన్నాయి. మరో 7 శాతం భూములకు చెరువుల ద్వారా సాగునీరు లభిస్తోంది. ఇప్పుడు వైఎస్ఆర్ జలకళ ద్వారా మరో 5లక్షల ఎకరాలకు బోరు బావుల ద్వారా నీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకోసం 2 లక్షల బోర్లు ఉచితంగా వేయిస్తామని ప్రభుత్వం చెబుతోంది. 2.5 ఎకరాలకుపైగా భూమి ఉన్న రైతులు ఈ పథకాన్ని ఉపయోగించుకోవచ్చు.

అంతకన్నా తక్కువ భూమి ఉన్న రైతులైతే, ఇద్దరు ముగ్గురు పోగై బోరు బావి కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. గ్రామ సచివాలయం ద్వారా ఈ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. వాటిని పరిశీలించి, జియాలజిస్టు ఆమోదం లభించిన తర్వాత డ్వామా ఏపీడీ ద్వారా అనుమతిస్తారు. కాంట్రాక్టర్ ద్వారా బోర్ బావి తవ్విస్తారు. మొదటిసారి బోరులో నీరు పడకపోతే, రెండోసారి కూడా వేస్తారు. జియో ట్యాగింగ్ చేసిన తర్వాత కాంట్రాక్టర్‌కి బోరుకు అయిన ఖర్చుని ప్రభుత్వం చెల్లిస్తుందని విప్ బూడి ముత్యాలనాయుడు వివరించారు.

# చీడికాడలో కలెక్టర్ సుడిగాలి పర్యటన





దేవరాపల్లి /చీడికాడ : మాడుగుల నియోజకవర్గం పరిధిలోని చీడికాడ మండలం జెబీపురం, కోనాం పంచాయతీలో జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. పర్యటనలో భాగంగా వరహాపురం గ్రామంలో కొత్త సచివాలయం భవన నిర్మాణ పనులను పరిశీలించారు.అనంతరం కోనాం సచివాలయంలో వాలంటీర్లతో మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రజల సమస్యలు, అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు తెలుసుకున్నారు. కలెక్టర్ కు అంగన్వాడీ సమస్యలు పై వినతి పత్రం అందజేశారు.

తరువాత కోనాం జలాశయాన్ని పరిశీలించారు. ఆయన వెంట ప్రభుత్వ విప్, మాడుగుల శాసనసభ్యులు బూడి ముత్యాలనాయుడు వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, వైసీపీ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

# వంకాయలు ధరలు లేకపోవడంతో నష్టపోతున్న రైతులు



అనంతగిరి : అనంతగిరి మండలంలో, కాశీ పట్టణంలో ప్రతి బుధవారం జరిగే వారపు సంత కరోనా మహమ్మారి పుణ్యమా అని గత ఐదు నెలలుగా ఈ వారపు సంతలు లేక బోసి పోయింది. ఈ కరోనా విపత్కర పరిస్థితుల్లో గిరిజన రైతులు భారీగా నష్టపోయారు. ఈ తరుణంలో ప్రభుత్వ సడలింపు మేరకు మళ్లీ గిరిజన రైతుల్లో ఆనందానికి అవధులు లేకుండా పోయింది ఐదు నెలల తర్వాత మళ్లీ కాశీపట్నం వారపు సంతకు కల తీసుకొచ్చింది కాశీపట్నం వంకాయ దీంతో గిరిజన రైతులు భారీ సంఖ్యలో కాశీపట్నం పరిసర ప్రాంతాల్లో పండించే వంకాయలను తీసుకొచ్చి వారపు సంతలో విక్రయిస్తుంటారు.

అసలు కాశీపట్నం వారపు సంత అనగానే ముందుగా తిండి ప్రియులకు గుర్తుకొచ్చేది కాశీపట్నం వంకాయ ఈ వంకాయ కి ఏదీ సాటి రాదని చాలామంది దీన్ని నాన్ వెజ్ కు సమా నంగా నిలుస్తుందని చెప్తుంటారు.

ఈ కాశీపట్నం వంకాయ కి భారీగా డిమాండ్ పలికేది కానీ బాగా పంటపండే టప్పటికీ కరోనాకారణంగా రైతులు అమ్మలేక పోయారు అప్పుడు దీని ధర 700 నుంచి సుమారు 1500 వరకు పలికేది ఈ వంకాయను కొనుగోలు చేసేందుకు విశాఖపట్నం, విజయనగరం నుంచి పెద్ద ఎత్తున వ్యాపారులు ఇక్కడికి చేరుకుని కొనుగోలు చేస్తూ ఉండేవారు కానీ ఇప్పుడు ఆపరిస్తితి లేదు వంకాయలు కాపుతగ్గిపోవడం ఒకకారణమైతే ధరలు లేకపోవడం ఇంకొక కారణం వలన రైతులు అన్ని విధాలుగా నష్టపోవలసి వస్తుంది,

## విదేశాల వ్యవహారాల కమిటీ సభ్యులుగా ఎంపీ మాధవి నియామకం

### పలువురు అభినందనలు



ఎంపీ మాధవి

కొయ్యూరు : కేంద్ర ప్రభుత్వం నియమించిన విదేశాల వ్యవహారాల కమిటీ సభ్యులుగా అరకు ఎంపి గొడ్డేటి మాధవిని నియమించారు. లోక్‌సభలో 21 మంది సభ్యులకు అవకాశం ఉండగా, వారిలో అరకు ఎంపికి స్థానం లభించింది. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ మొదటి సారి పార్లమెంట్ సభ్యురాలైన తనకు ఇంత అత్యున్నతమైన అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, మిథున్‌రెడ్డికి ప్రత్యేక దన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. శక్తివంచన లేకుండా పార్లమెంట్‌లో తన పార్లమెంట్ పరిధిలో సమస్యలపై గళం విప్పుతానన్నారు. ఈ సందర్భంగా ఎంపి మాధవికి పలు వురు నాయకులు, అధికారులు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ మేరకు ఎంపికి పలువురు అభినందించారు.

## నేటి నుంచి ఉత్తరాంధ్రలో శైలజానాథ్ పర్యటన



యుగంధర్

కొయ్యూరు : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సాకె శైలజానాథ్ ఉత్తరాంధ్రలో అక్టోబర్ 1వ తేదీ నుంచి ఐదు రోజులు పర్యటించనున్నారని జిల్లా ఉపాధ్యక్షులు పండా యుగంధర్ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గాంధీ జయంతి రోజున శైలజానాథ్ పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని, అలాగే కేంద్రం ఇటీవల ప్రవేశపెట్టిన రైతు వ్యతిరేక బిల్లులు గురించి రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలలో అవగాహన కల్పించి ప్రజలను, రైతులను ఉతేజపరిచి ఏకం చేసేవిధంగా పీసీసీ గారి పర్యటన సాగుతుందనితెలిపారు.

## రెవెన్యూ డివిజనల్ కార్యాలయ పనులు నిలిచిపోవడంతో
### పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప అధికారుల తీరుపై ఆగ్రహం



పెద్దాపురం : తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో శిథిలావస్థ చేరుకొన్న బ్రిటిష్‌వారి కాలం నాటి రెవెన్యూ డివిజనల్ కార్యాలయంను ప్రజల ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా నిర్మించాలి అనే ఉద్దేశంతో రెండున్నర కోట్లు వ్యయంతో పెద్దాపురం రెవెన్యూ డివిజన్ కార్యాలయం ప్రారంభించడం జరిగింది. కార్యాలయాన్ని తుది దశలో కాంట్రాక్టర్ కు బిల్లులు చెల్లింపు జరగకపోవడంతో గత సంవత్సన్నర కాలంగా విలువైన నిర్మాణన్ని గాలికి వదిలేశారు. అదేవిధంగా, కోటి రూపాయల వ్యయంతో మండల తహసీల్దార్ కార్యాలయంకు కూడా గత ప్రభుత్వ మంజూరు చేసింది. ఆకార్యాలయం కూడా కాంట్రాక్టర్ నిధులు చెల్లింపులో జాప్యం వలన వదిలివేశారు అని తెలిసింది. ప్రస్తుత పిచ్చి మొక్కలు మొలిచి కార్యాలయ ఆవరణ భీతిగొల్పుతుంది. అదే విధంగా క్రీడా వికాస కేంద్రం మరియు ఈత కొలను తదితర నిర్మాణ కోసం నాలుగు కోట్లు కేటాయించ డమైనది, గత ప్రభుత్వ హయాంలో మొదలు పెట్టి 70శాతం పనులు పూర్తి చేసి, ఏళ్లు కావస్తున్నా..... ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నవి. యాభై కోట్ల రూపాయలతో రోడ్లకు కేటాయించి 70 శాతం పనులు పుర్తికావించబడి మిగతా పనులను కాంట్రాక్టర్లకు నిధులు మంజూరు కాలేదు అని వదిలి వేయబడ్డాయి. అలాగే 300 కోట్లతో ఎడిబి రోడ్డు మంజూరు కాబడి 10-15శాతం పనులు పూర్తి చేసి మిగిలిన పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. బుధవారం పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప వదిలివేయబడ్డ పనుల్ని పర్యవేక్షంచి అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజా సూరిబాబు రాజు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొరుపూరి రాజు, పెద్దాపురం పట్టణ తెదేపా అధ్యక్షులు రంధి సత్యనారాయణ, మాజీ గుడా డైరెక్టర్ నాని, బిక్కిన సాయినాధ్ మరియు తెదేపా సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ కమిషనర్‌ను ఘనంగా సత్కరించిన నాయకులు



పరవాడ : అసిస్టెంట్ కమిషనర్ సింగంపల్లి నాగేశ్వరావు పదవీ విరమణ సందర్భంగా... అయన్ని బుధ వారము సిఐటియు జిల్లా కార్యదర్శి గనిశెట్టీ సత్యనారాయణ, పిఎమ్‌సి చైర్మన్ పైల హరేష్, భవన నిర్మాణ కార్మికులు పరవాడ మండల సిఐటియు అధ్యక్షులు గెడ్డం రమణ తదితరులు కలిసి అయన్ని దుశాలువాతో ఘనంగా సత్కరించారు.

## యోగి ప్రభుత్వంలో
## ఆవులకు ఉన్న రక్షణ మహిళలకు లేదు




విశాఖ సిటీ: ఉత్తరప్రదేశ్ లో హతరస్ జిల్లాలో దళిత మహిళపై జరిగిన రేప్ మరియు దారుణ హత్యను ఖండిస్తూ దళిత మహిళా సంఘాల ఐక్యవేధిక కన్వీనర్ అర్. సరస్వతి ఆధ్వర్యంలో ఎల్.ఐ. సి. ఆఫీస్ వద్దగల అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ గౌరవ అధ్యక్షులు బొడ్డు కళ్యాణరావు మరియు డి.హెచ్.పి.ఎస్. రాష్ట్ర అధ్యక్షులు జె.వి. ప్రభాకర్ హాజరైనారు. దళిత మహిళా సంఘాల ఐక్యవేధిక కన్వీనర్ సరస్వతి మాట్లాడుతూ.... ఉత్తరప్రదేశ్ లో యోగి ఆదిత్యనాధ్ ప్రభుత్వంలో ఆవులకున్న రక్షణ కూడా ఆ రాష్ట్ర మహిళలకు లేదు. ఇప్పటివరకూ ఆ రాష్ట్రంలో 3960 కేసులు నమోదు అయితే అందులో దళితులవే ఎక్కువ. ఎక్కువ శాతం ఆవు పేరుతో హత్యలు, దళిత మహిళల పై అత్యాచారాలు అధికంగా ఉన్నాయి. ఈ దారుణానికి పాల్పడిన నిందుతులందరికీ వెంటనే ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. డి.హెచ్.పి.ఎస్. రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ... ఎక్కడ మహిళలకు ప్రతిరూపాలయిన సరస్వతిని, లక్ష్మిదేవిని, దుర్గాదేవిని దేవతులుగా పూజిస్తారో ఆ దేశంలో మహిళలపై హత్యలు, అత్యాచారాలు జరగటం దురదృష్టకరం. నిర్భయ పేరుమీద చట్టం వచ్చిన తరువాత కూడా ఈ హత్యలు, అత్యాచారాలు ఇంకా పెరుగుతున్నాయి. "భేటీ పడావో... భేటీ బచావో" అన్న గౌరవ ప్రధానమంత్రి నినాదం హాస్యాస్పదంగా తయారయింది. బి.జె.పి. అధికారంలో ఉన్న రాష్ట్రాలలోనే ఈ అత్యాచారాలు, హత్యలు ఎక్కువగా జరుగుతున్నాయి. ముందు..ముందు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చట్టాలను కఠినంగా అమలు చేసి దోషులను వెంటనే శిక్షించాలి.

ఆంధ్రప్రదేశ్ లో దిశ చట్టం, నిర్భయ నిధులు అమలులో అధమస్థానంలో ఉందన్నారు... బొడ్డు కళ్యాణరావు మాట్లాడుతూ... డా.బి.ఆర్. అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగంలో స్త్రీలకు సమాన హక్కులు కల్పించబడ్డాయి కానీ అది అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఆ రాజ్యాంగం అండతోనే పదవిలోకి వచ్చిన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు మహిళల పై అత్యాచారాలు, హత్యలు జరిగినప్పుడు కళ్ళు మూసుకుంటున్నారు. చట్టాలు సక్రమంగా అమలుచేయడం లేదన్నారు. దళిత. మహిళలపై అత్యాచారాలు, హత్యలు చేసిన వారందరినీ ఫాస్ట్ ట్రాక్ కోర్టుల పెట్టి ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కో. కన్వీనర్ ఈ. సుజాత, డి. రమణమ్మ, వై. ఈశ్వరమ్మ, వై. రాజ్యలక్ష్మి, గోలి రమణమ్మ, యు. వరలక్ష్మి, ఎ. వెంకటలక్ష్మి, జి. రాజేశ్వరి, ఎన్. కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చేయూత రుణంతో కిరాణా షాపులు ప్రారంభం



గొలుగొండ : వైయస్సార్ చేయూత పథకం ద్వారా మంజూరైన రుణంతో గొలు గొండ మండలం చీడిగుమ్మల గ్రామానికి చెందిన కామిరెడ్డి రమణమ్మ, సిహెచ్.యర్రవరం గ్రామానికి చెందిన మీనా కుమారిల కిరాణా షాపులను వైసిపి నాయకులు సుర్ల గిరిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కృష్ణ, సిసి, విఒఎ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలతో పేదలకు లబ్ధి: భాజపా

బొబ్బిలి : పార్టీని సంస్థాగతంగా ముందుకు తీసుకు వెళ్లేందుకు కార్యకర్తలు కృషి చేయాల్సిన అవసరముందని భాజపా రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరి అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి పావని ఆధ్వర్యంలో నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామ, మండల కమిటీలు వేసి ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. పావని మాట్లాడుతూ.. రైతులు, పేదలు, మధ్యతరగతి వర్గాల సంక్షేమానికి భాజపా పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి జగన్మోహనరావు, రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు పి.శ్రీనివాసరావు, రామస్వామినాయుడు, నాయకులు పాల్గొన్నారు.

## అప్పన్నను దర్శించుకున్న
### శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి మరియు అహోబిలం జీయర్ స్వామి

- కరోనా నుండి మానవాళిని కాపాడమని స్వామిని ప్రార్థించాం
- ఆలయాలపై దాడులను ఖచ్చితంగా అణిచివేయాలి





సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారిని బుధవారంనాడు శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి మరియు అహోబిలం జీయర్ స్వామవారు దర్శించుకున్నారు సింహగిరి కి చేరుకున్న వీరికి ఆలయ వైధికులు మరియు ఈఓ వై త్రినాథ్ మేల తాలము ల నడుమ పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి అంతరాలయంలో ప్రత్యేక అర్చనలు అనంతరం లక్ష్మీ అమ్మవారి ఆలయంలో పూజలు జరిపారు అనంతరం ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదములు అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రపంచం మొత్తాన్ని చుట్టేస్తున్న కరోనా నుండి మానవాళిని కాపాడమని నరుడు నరసింహుని అవతారము లో వున్న స్వామి వకప్పుడు భూమిని కాపాడినట్టు మానవాళిని రక్షిస్తారని అన్నారు.

ఆలయాల దాడులపై స్పందిస్తూ ఆలయాలపై దాడులు ఎవరు చేసినా తప్పే ప్రజానీకానికి, అధికారులకు, ప్రభుత్వాలకు బాధ్యత ఉంది. దాడులను ఖచ్చితంగా అణిచివేయాల్సిందే. దేవస్థానాలకు నష్టం కలిగితే సమాజానికి నష్టం కలుగుతుంది.

దోషులను గుర్తించాలి.. దండించాలిదైవాన్ని దర్శించుకోవాలనుకున్న ఎవరినైనా అనుమతించడంలో తప్పు లేదు. దర్శనానికి వెళ్లి నియమానానికి విరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకోవాలని దైవసన్నిధాల్లో విలాసాలు సరికాదు.. అవసరాలకు ప్రాధాన్యమివ్వడంలో తప్పులేదు. అయోధ్య కేసును ఎప్పుడో కొట్టివేయాలి... ఇప్పడైనా సరే కొట్టి వేసారు.. సంతోషం అని అన్నారు.

# జిల్లాలో అన్యాక్రాంతమవుతున్న అసైన్డ్ భూములు

- దురాక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి
- ఏళ్ళు తరబడి అసైన్డ్ లీజులు రద్దు చేయాలి
- వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

దేవరాపల్లి : అసైన్డ్ భూములు దురాక్రమణదార్లు పై చర్యలు తీసుకోవాలని,ఏళ్ళు తరబడి అసైన్డ్ భూములు లీజులను రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. దేవరాపల్లిలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని వేలాది ఎకారాల్లో అసైన్డ్ భూములు అమ్మాకాలు జోరుగా జరుగుతున్నాయని వీటికి ప్రభుత్వం వెంటనే అడ్డుకట్ట వేయకపోతే దళితులు, గిరిజనులు, పేదలు భూములు కోల్పోయి నిరాశ్రయులుగా మగిలి పోతారని తెలిపారు. ఇప్పటి వరకు రీయల్ ఎస్టేట్ వ్యాపారులు మాయాజాలంతో జీరాయితీ భూములు అమ్మకాలు కొనుగోలు చేసారని, ఇప్పుడు అసైన్డ్ భూములుపై దిగారని తెలిపారు. ప్రధానంగా దేవరాపల్లి, చీడికాడ, వి. మాడుగుల, రావికమతం, రోలుగుంట, గోలుగోండ, నాతవరం, కోటవురట్ల మండలాల్లో వేలాది ఎకరాలు కబ్జాలకు గురికాబడ్డయని మరో ప్రక్క అసైన్డ్ భూములు వ్యాపారం జోరుగా జరుగుతుందని అన్నారు. ఈ మండలాల్లో ఏజెన్సీ కి అనుకోని ఉన్న గిరిజన గ్రామాల లో గతంలో అనేక సార్లు ప్రభుత్వాలు సాగులో ఉన్న పేద లుకు బంజరు భూములకు పట్టాలు మంజూరు చేయడం జరిగిందని వీటిని రీయల్ ఎస్టేట్ వ్యాపారులు, పట్టణ ప్రాంతాలకు చెందిన ధనవంతులు గిరిజనులకు, పేదలకు డబ్బులు అశచూపించి అసైన్డ్ భూములు అమ్మకాలు కోనుగోలుకు చెల్లక పోయిన 99 సంవత్సరాలు లీజులు పేరున వ్రాయించుకోని దురాఅక్రమణకు పాల్పుడుతూ పేదలను భూములు నుంచి వెళ్ళగోడుతున్నారని అన్నారు. మరి కోంతమంది జీరాయితీ సర్వేనెంబర్లు వేసి అసైన్డ్ భూములు కోనుగోలు చేసి పాస్ బుక్కులు పుట్టించి బ్యాంక్ ల్లో రుణాలు పోంది ఎగ్గొడుతున్నారని ఆరోపించారు. వి. మాడుగుల మండలం శంకరం, అవురువాడ పంచాయతీలోను అసైన్డ్ భూములు కబ్జాలుకు గురికా బడ్డయని, దేవరాపల్లి మండలం లోని చింతలపూడి పంచాయతీ లో 66 ఎకరాలు సీలింగ్ భూమిని గిరిజనులు నుంచి బలవంతంగా లాక్కుంటే దీన్ని మరల రెవెన్యూ అధికారులు గిరిజనులుకు అప్పగించారని, కాని భూస్వాములు గిరిజనులను భూములల్లోకి రానివ్వకుండా అడ్డం పడుతున్నారని తెలిపారు. దీంతో ప్రభుత్వ భూములను గిరిజనులు నుంచి 99 సంవత్సరాలు లీజులు పేరుచేప్పి బలవంతంగా గిరిజనులు వద్ద లాక్కుంటూన్నారని దీనిపై సమగ్రమైన దర్యాప్తు జరిపితే భూ కుంభకోణం బయటపడుతుందని తెలిపారు. గర్సింగి, తామారబ్బ, వాలాబు పంచాయతీలో అడ్డగోలుగా వ్యాపారం సాగుతుందని అన్నారు. రావికమతం మండలంలోని బుడ్డిబంద, బాదంపాడు, చీడికాడ మండలం గుంటు కోండ్లకోత్తూరు ప్రాంతంలోను, కోటవురట్ల మండలం కైలాస పట్నం, పి. కోత్తపల్లి గోలుగోండ మండలం బుడ్డడపాడు, నల్లంకి, పప్పు శెట్టిపాలెం, కొత్తపాలెం అనేక ప్రాంతాల్లో ధనవంతులు పట్టణ ప్రాంతాల్లో ఉండి దళారులు చేత భూములు కోనుగోలుకు చేయించి పేదలను ఇబ్బందులు పెడుతున్నారని, అమ్మకపోతే కబ్జాలు చేసి పేదలను కోర్టులు చుట్టూ తిప్పుతున్నారని అన్నారు. భూఅక్రమణ దార్లపై చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించిందని, నిజానికి పేదలు భూములు ఆక్రమణలు చేసిన వారిని ఏమిచేయలేకపోతుందని అన్నారు. అసైన్ మెంట్ చట్టం బోర్డు స్టేండింగ్ యాక్ట్ ప్రకారం అసైన్డ్ భూములు కోనుగోలు చేసిన, 99 సంవత్సరాలు లీజులుకు వ్రాయించుకున్న వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోని తిరిగి పట్టాదారునికి భూమిని అప్పగించడం.లేదా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని చట్టంలో ఉందని ఇది జిల్లా లోని ఎక్కడ అమలు కావడం లేదన్నారు. లబ్దిదారులు తహశీల్దార్ కార్యాలయాలు, కలెక్టర్ ఆఫీసు లు చుట్టు తిరిగి పిర్యాదులు చేయడం తప్ప పరిష్కారం కనిపించలేదన్నారు. జిల్లాలోని అసైన్డ్ భూములు ఆక్రమణలపై ప్రత్యేక కమిటీ వేసీ సమగ్రమైన దర్యాప్తు జరపాలని తిరిగి పేదలకు భూములు అప్పగించాలని డిమాండ్ చేశారు. లేదంటే వ్యవసాయ కార్మిక సంఘం నేరుగా ప్రత్యేక ప్రతిఘటన కు పూనుకోని భూముల్లో పేదలను దింపుతుందని వెంకన్న స్పష్టం చేశారు.



చింతలపూడి పరిధిలో చదును చేసిన అసైన్డ్ భూమి

# అంగన్వాడీ కేంద్రంలో పేస్టులు, బ్రష్‌లు పంపిణీ



కాకినాడ రూరల్ : కొవ్వాడ, రేపూరు అంగన్వాడీ కేంద్రాల్లో ఎర్రబాట పత్రిక ఎడిటర్ పితాని రాము 108 మంది పిల్లలకు టూత్ పేస్టులు, బ్రష్‌లు బుధవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పత్రిక ద్వారా తమ వంతు సహాయంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. అలాగే కరోనా వైరస్ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో మాస్కులు, శానిటైజర్‌లు అందించడం జరిగిందన్నారు. అనంతరం కొవ్వాడ పంచాయతీ కార్యదర్శి శివప్రసాద్ మాట్లాడుతూ కొవ్వాడ, రేపూరు అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న 3సం॥రాల నుండి 6 సం॥లలోపు పిల్లలకు పేస్టులు, బ్రష్‌లు ఇవ్వడం అభినందనీయ మన్నారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీవైఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 2న రక్తదాన శిబిరం



కాకినాడ రూరల్ : సీవైఎఫ్ 23వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అక్టోబర్ 2న స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని వ్యవస్థాపకుడు రెవ బి.హెచ్.వి.మూర్తిరాజు ప్రకటనలో తెలిపారు. జిల్లా రెడ్ క్రాస్, సీవైఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో 2న ఉదయం నుండి ప్రజ్ఞ ఫంక్షన్ హాల్ తిమ్మాపురంలో జరిగే ఈకార్యక్రమంలో వ్యవ సాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు, ఎంపీ వంగా గీతా విశ్వనాథ్,ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్ర శేఖరరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు.యువత సన్మార్గంలో పయనించేలా సీవైఎఫ్ గత22 సం॥లుగా పనిచేస్తోందని తెలిపారు.

సీవైఎఫ్ సభ్యులు, యువత సుమారు 100 మంది స్వచ్ఛం దంగా ముందుకు వచ్చి రక్త దానంలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం ప్రొ.గంటల ప్రకాష్ యువతకు వ్యక్తిత్వవికాస తరగ తులు నిర్వహిస్తారని మూర్తి రాజు తెలిపారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

బూర్జ : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తామని శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని కంట్లాం, ఓవీపేట, లచ్చయ్యపేట గ్రామాల్లో ఆయన పర్యటిం చారు. ఈ సందర్భంగా ఆయన కంట్లాం, ఓవీపేటలలో తాగునీటి చెరువులకు చెపట్టిన మెట్ల నిర్మాణాలను ప్రారంభించారు. ఓవీపేటలో వైఎస్ఆర్ ఆరోగ్య కేంద్రం, రైతు భరోసా కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. లచ్చయ్య పేటలో నాడు-నేడు పనులను పరిశీలించారు. అనంతరం లచ్చయ్యపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సరుబుజ్జిలిలో వెన్నెలవలస, బూర్జలో అన్నంపేట, కాలపర్తి, మదనాపురం గ్రామాల పరిధిలో ఉన్న పంట భూములకు సాగునీటిని అందించేలా ఎత్తిపోతల పథక నిర్మాణాలకు ప్రతిపాదించామని, త్వరలో వాటి పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు.

# రజక స్థలంలో అక్రమ నిర్మాణాలు ఆపాలని ధర్నా



కాకినాడ: సుమారు వందేళ్లకు పైబడి రజక వృత్తి దారులకు చెందిన రజక స్థలంలో చేస్తున్న అక్రమ నిర్మాణాలు ఆపాలని కోరుతూ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక నాయకులు మాట్లాడుతూ కాకినాడ రూరల్ మండలంలోని ఇంద్రపాలెం గ్రామంలోని రజక స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా నీటి నూతులు మూసివేసి, బల్లలను తొలగించారని రజకులు ఆవేదన వ్యక్తం చేశారు.

1968వ సంవత్సరం నుండి తమకు అప్పటి కాకినాడ మున్సిపాలిటీ అనుమతులు పొందామన్నారు. అధికార పార్టీకి చెందిన ఒక ప్రయివేటు వ్యక్తి సచివాలయం నిర్మిస్తున్నట్లు చెప్పి తన వ్యక్తిగత కార్యాలయంను ఆ స్థలంలో నిర్మిస్తున్నారని చెప్పారు. ఆ స్థలం తమకు అవసరం లేదని, రజకులు వృత్తి చేసుకు నేందుకు ఎటువంటి ఇబ్బంది లేదంటూ కాకినాడ మున్సిపాలిటీ రెండుసార్లు 1968, 1972లలో తీర్మానం చేసిందన్నారు.ఈ స్థలంలో సుమారు 80 రజక కుటుంబాలు వృత్తి చేస్తూ బట్టలు ఆరబెట్టి జీవిస్తున్నారన్నారు.ఇప్పటికే రజకులు ఉతికిన బట్టలు ఆరవేసేందుకు వంతుల వారీ విధానంలో పనిచేసుకుంటున్నట్లు చెప్పారు.

ఈ నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ కలుగజేసుకోవాలని, అక్కడ అక్రమ నిర్మాణాలు ఆపాలని కోరారు.అనంతరం జేసీ జి లక్మిషాకు వినతిపత్రాన్ని అందించారు.

గ్రామసభ నిర్వహించి గ్రామంలో ఖాళీ స్థలాల వివరాలు తెలుసుకుంటానని జేసీ నాయకులకు చెప్పారు.

ఈ ధర్నాకు సీపీఎం, టీడీపీ, జనసేన నాయకులు మద్దతు ప్రకటించి ప్రసంగించారు. ఈ ధర్నాలో రజక నాయకులు బి సత్యనారాయణ రాజు,వెలుదూటి ప్రసాద్, కోనేటి రాజు, కాకినాడ రామారావు, ఎం రాజబాబు, ఎస్ అర్జున్ రావు, మెంటారావు,ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లాకు చెందిన రజక వృత్తిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాలల తరహాలోనే కళాశాలల్లోనూ
## నాడు-నేడు పనుల కోసం యాజమాన్య సంఘాల ఏర్పాటు

విజయనగరం : కళాశాలల్లో ఎన్నికల సందడి మొదలైంది. పాఠశాలల తరహాలో జిల్లాలోని 24 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనూ యాజమాన్య కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. నాడు-నేడు పనులు చేపట్టేందుకు పాఠశాలల తరహా విధానాన్నే అమలుచేయాలని ప్రభుత్వం భావిస్తోంది. పాఠశాల స్థాయిలో యాజమాన్య సంఘాలను తల్లిదండ్రుల కమిటీలుగా పిలుస్తు న్నారు. నాడు-నేడు పనులను వీటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. కళాశాలల్లోనూ ఇలాంటి కమిటీలే నిర్వహించేలా చర్యలు తీసుకుంటారు. మార్గదర్శకాలు లేనప్పటికీ విద్యాశాఖ అను సరించిన విధానంలోనే కళాశాలల్లో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కమిటీలో అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడితో పాటు ప్రతీ తరగతి నుంచి ముగ్గురు సభ్యులను ఎన్నుకునేలా ఇంటర్ బోర్డు కమిషనరు సూచించినట్లు జిల్లా వృత్తివిద్యాశాఖాధికారి ఎం.ఆదినారాయణ తెలిపారు.

# కళా హాస్పిటల్ సౌజన్యంతో శ్రీకాకుళం నగరపాలక సంస్థకు ట్రాఫిక్ స్టాపర్స్ వితరణ

- ట్రాఫిక్ రూల్స్ పై అవగహన అందరి బాధ్యత
- ట్రాఫిక్ రూల్స్ పై తెలుగు, ఇంగ్లీషులో స్టిక్కరింగ్






శ్రీకాకుళం: విశాఖపట్నంలోని కళా హాస్పిటల్ వారి సామాజిక సేవలో భాగంగా శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో నిత్యం రద్దీ పెరుగుతున్న దృశ్య ట్రాఫిక్ రూల్స్ పై అవగహన కల్పించే విధంగా నగరంలోని అన్ని రద్దీ కూడళ్లలో 25 ట్రాఫిక్ స్టాపర్స్ ( సుమారు రెండు లక్షల 50 వేల రూపాయల విలువ గల) ను వితరణ చేశారు. బుధవారం ఈ స్టాపర్స్ ను విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం తీసుకువెళ్లి శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ పి నల్లనయ్యకు, ట్రాఫిక్ డిఎస్పి ప్రసాద్ తోపాటు కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి సమక్షంలో ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాలలో పేద ప్రజల ఆరోగ్యం పట్ల తన వంతు సహాయ సహకారాలు అందజేస్తూ ఎంతో మందికి ఉచితంగా వైద్యం అందిస్తున్న కళా హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఉచిత ఆరోగ్య సేవలతో పాటు సామాజిక సేవలో భాగంగా పలు రంగాల వారికి ప్రోత్సాహం అందిస్తున్న డాక్టర్ వెంకటరమణమూర్తి స్వతహాగా శ్రీకాకుళం జిల్లా వాసి కనుక స్థానికంగా ఉన్న ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు తన వంతుగా ట్రాఫిక్ టాపర్స్ అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డిఎస్పి ప్రసాద్ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో covid-19 విజృంభిస్తున్న తరుణంలో తమ సిబ్బంది ట్రాఫిక్ సమస్యల పట్ల తీవ్ర ఇబ్బందులకు





గురవుతున్నారని ఈ ట్రాఫిక్ సమస్యను నియంత్రించేందుకు తమ సిబ్బంది కృషి చేస్తున్నారని తెలియజేశారు. ట్రాఫిక్ పోలీసులకు తమ వంతు సహాయంగా పలు కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రణ కొరకు ఏర్పాటు చేసే ఈ స్టాఫర్స్ అందజేయడం అభినందనీయమన్నారు. ఇద్దరు ట్రాఫిక్ సిబ్బంది చేయవలసిన పని ఒక్క స్టాపర్ తో చేయగలవని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పి రమణమూర్తి మాట్లాడుతూ కళా హాస్పిటల్ యాజమాన్యం గత కొన్ని సంవత్సరాలుగా ఉచిత వైద్యం తో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలలో ఎన్నో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వారికి కావలసిన ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అందుకు సంబంధించిన మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు. అలాగే తమ సామాజిక సేవలో భాగంగా శ్రీకాకుళం నగరపాలక సంస్థకు మరియు ట్రాఫిక్ పోలీస్ వారికి ఈ స్టాపర్స్ ను అందజేస్తున్నామన్నారు.



అందరికీ నమస్కారం... నేను బొగ్గు శ్యామ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర కార్యదర్శిని 35వ వార్డు విశాఖపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అందరికీ నేను చేసుకుంటున్నా విన్నపం ఏమనగా మా వార్డ్ లో రైతు బజార్ లో షాపులు కోసం 30 మంది ఆకుకూరలు వ్యాపారస్తులకు అండగా వాళ్లకి షాపులు కోసం ప్రయత్నం చేస్తూ మన వైయస్సార్ కాంగ్రెసు పార్టీలో ఉన్న పెద్దలందరికీ అందరినీ కలవడం జరుగుతుంది. ఈ రైతులకు మద్దతుగా నాతోపాటు మన విశాఖపట్నం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పనిచేసిన కార్యకర్తలు, నాయ కులు అండ దండలు ఆ రైతుల కోసం నాకు ఇస్తారని నాతో తోడుంటానని మనస్ఫూర్తిగా కోరుచున్నాను. రామకృష్ణ జంక్షన్ రైతు బజార్ లో ఇంకా 74 షాపులు ఖాళీగా ఉన్నాయి అందులో 30 షాపుల కి రైతులకు కేటాయిం చమని కోరడం జరుగుతుంది ఈ కార్య క్రమంలో ఆ రైతులతో పాటు నాకు అండగా ఉంటారని ఆశిస్తున్నాను. ఈ విషయాన్ని మన పార్టీ పెద్దలు మన ఎంపీ ఎం.వి.వి సత్యనారాయణకి మరియు మంత్రి అవంతి శ్రీనివాస్‌కి మరియు రాజ్యసభ సభ్యులు విజయ్ సాయి రెడ్డికి చేరేవరకు మీరందరూ నాకు సాయం చేస్తారని కోరుచున్నాను. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి వారికి న్యాయం జరగాలని నా ఆకాంక్ష.

# జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న ఎస్ఈబి దాడులు

**- స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంటు బ్యూరో అదనపు ఎస్పీ ఎన్.శ్రీదేవీరావు**



విజయనేగంం : స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంటు బ్యూరో ఆధ్వర్యంలో జిల్లాలో చినమేరంగి, బొబ్బిలి, పార్వతీపురం రూరల్, గరివిడి, ఎస్.కోట, ఆంధ్ర పరిధిలలో దాడులు నిర్వహించి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 01 ట్రాక్టరు, 386 లీటర్లు నాటుసారా95 నాటు సారా పాకెట్లు, 20 క్వార్టరు బాటిల్లు మద్యం స్వాధీనం చేసు కొన్నట్లుగా, 24000 లీటర్లు బెల్లం ఊటలను ధ్వంస చేసినట్లుగా ఎస్ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్. శ్రీదేవీరావు తే. 30-09-2020ది బుదవారంతెలిపారు. విజయనగరం జిల్లాఎస్పీ శ్రీమతి బి.రాజకుమారి ఆదేశాలతో ఎస్ఈబి అదనపుఎస్పీ కుమారి ఎన్.శ్రీదేవీరావు ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు, స్పైపర్‌టీం సిబ్బంది, ఎస్.ఈ.బి సిబ్బందితో దాడులు నిర్వహించినట్లుగా ఎస్ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్. శ్రీదేవీరావు తెలిపారు. చినమేరంగి పి.ఎస్ పరిధిలో, చినమేరంగి గ్రామ శివార్లలో నాటుసారా తయారీకి సిద్ధంగా ఉన్న 2400 బెల్లం ఊటలను మరియు సామగ్రిని ధ్వంసం చేశారు. 386 లీటర్లు నాటుసారా స్వాధీనం చేసుకొని, ఎడుగురిని అదుపులోనికి తీసుకొని, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినారు.

బొబ్బిలి పి.ఎస్ పరిధిలో 15 నాటుసారా పాకెట్లు స్వాధీనం చేసుకొని, ముగ్గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినారు. పార్వతీపురం రూరల్ పి.ఎస్ పరిధిలో 80 నాటుసారా పాకెట్లు స్వాధీనం చేసుకొని, ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినారు.

# జనజీవన స్రవంతిలో కలిసి ప్రజా సేవ చేయండి

## ఎల్.కె.రంగారావు ఐ.పి.ఎస్., డి.ఐ.జి




విశాఖపట్నం (రూరల్): విశాఖ జిల్లా గాలికొండ ఏరియా కమిటీకి చెందిన గెమ్మిలి కామేశ్ అలియాస్ కుంకుమపూడి హరిని గూడెం కొత్త వీధి లో పోలీసులు అరెస్టు చేశారు. విశాఖ రేంజి డీఐజీ ఎల్‌కేవీ రంగారావు మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. కామేశ్ 14ఏళ్లుగా మావోయిస్టు పార్టీలో వివిధ హోదాల్లో పని చేసినట్లు చెప్పారు. అతడిపై విశాఖ, తూర్పు గోదావరి, ఒడిశాలో సుమారు వందకు పైగా కేసులు నమోదయ్యాయని తెలిపారు. గతంలో కామేశ్‌పై ప్రభుత్వం రూ.4లక్షల రివార్డు ప్రకటించిందని గుర్తు చేశారు. మిగతా మావోయిస్టులంతా జనజీవన స్రవంతిలో చేరాలని ఈ సందర్భంగా డీఐజీ కోరారు. అరెస్టైన కామేశ్ నుంచి 303 రైఫిల్ ఒకటి, ఇరవై రౌండ్ల బుల్లెట్లు, 50 కిలోల జిలిటెన్ స్టిక్స్, ఐదు మందు పాత్రలు, ఇతర పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. జి.కె.వీధి మండలం, జి.కె.వీధి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన గెమ్మిలి కామేష్ ఏ.హరి ఏ.మాలతి ను జి.కె.వీధి పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది. ఇతనిపై 4 లక్షల రూపాయల ప్రభుత్వ రివార్డు ఉంది. గెమ్మిలి కామేష్ ఏ హరి ఏ మాలతి వివరాలు: గెమ్మిలి కామేష్ ఏ హరి ఏ మాలతి, 31 సంవత్సరాలు, కొందు, కుంకుమపూడి గ్రామం, జి.కె.వీధి మండలం, విశాఖపట్నం జిల్లా, ఇతను 2006 సంవత్సరంలో కుంకుమపూడి గ్రామానికి చెందిన వంతల కోటేశు తో మావోయిస్టు మీటింగులకు హాజరయ్యేవాడు ఆ మీటింగులలో వంతల వసంత ఏ చిచు వారి విప్లవ పాటలు, మాటలకు ఆకర్షితుడై దూరపు బంధువు మావోయిస్టు గెమ్మిళి నారాయణరావు ఏ జాంబ్రి వారి ప్రోద్బలంతో మిలిషియాగా తరువాత దళ మెంబరుగా మావోయిస్టు పార్టీలో చేరినాడు.ఇతను 14 సంవత్సరములు మావోయిస్టు పార్టీ లీడర్లకు గార్డుగా మరియు దళ మెంబరుగా, ఏరియా కమిటీ మెంబర్ గా, కాఫీ బోర్డు కమిటీ సభ్యుడిగా పని చేసాడు. ప్రస్తుతం గాలికొండ ఏరియాలో మావోయిస్టు పార్టీ బలహీనంగా ఉండటంతో మావోయిస్టు అధినాయకత్వం ఇతన్ని గాలికొండ ప్రాంతంలో మావోయిస్టు పార్టీని భలోపేతం చేయడానికి గాలికొండ ఏరియా కమిటీ సభ్యునిగా (ACM) నియమించింది. మావోయిస్టు పార్టీతో సంచరించిన కాలంలో గాలికొండ, కోరుకొండ, పెదబయలు, కటాఫ్, గుర్రేడు, ఒడిస్సా ప్రాంతాలలో మావోయిస్టులతో పనిచేసాడు. ఇతనిపై విశాఖ, తూర్పు గోదావరి మరియు ఒరిస్సా రాష్ట్రంలో ఇతనిపై సుమారుగా 100 కు పైగా కేసులు ఉన్నాయి. ప్రస్తుతం గాలికొండ ఏరియా కమిటీ మెంబర్ (ACM) గా పనిచేస్తున్నాడు.

**ఇతను పాల్గొన్న నేరాలు: హత్యలు:** 1. 2014 సంవత్సరంలో సింద్రీ కార్ల ను రాళ్ళగెడ్డపర్చార్ గ్రామం (చింతపల్లి మండలం), వద్ద హత్యచేసిన సంఘటనలో పాల్గొన్నాడు.2. 2016 సంవత్సరంలో సాగిన వెంకటరమణ ను జెర్రిల గ్రామం (జి.కె.వీధి మండలం) సమీపంలో హత్యచేసిన సంఘటనలో పాల్గొన్నాడు. 3. 2018 సంవత్సరంలో వంతల బాలయ్య ఏ సాలు ను చుక్కగొయ్యి గ్రామం (జి.కె.వీధి మండలం) వద్ద హత్యచేసిన సంఘటనలో పాల్గొన్నాడు. 4. 2019 సంవత్సరంలో తాంబెలు లంబయ్య ను కుంకుమపూడి గ్రామం (జి.కె.వీధి మండలం) వద్ద హత్యచేసిన సంఘటనలో పాల్గొన్నాడు. 5. బొండపాదార్ గ్రామం, ఒడిస్సాలో కొర్రా జయరాం, సర్పంచ్ ను హత్యచేసిన సంఘటనలో పాల్గొన్నాడు. మందుపాతరలు: 6. 2014 సంవత్సరంలో రోల్లగెడ్డ గ్రామం వద్ద కోరాపుట్టు జిల్లా, ఒరిస్సాలో పోలీసులపై మందుపాతరను పేల్చిన 2014 సంవత్సరంలో చాపగెడ్డ గ్రామం (జి.కె.వీధి మండలం) వద్ద ఏ.పి.ఎఫ్.డి.సి., కాఫీ పల్పర్ యూనిట్ పేల్చిన సంఘటనలో పాల్గొన్నాడు. 8. 2017 సంవత్సరంలో దారకొండ గ్రామం (జి.కె.వీధి మండలం) వద్ద బి.ఎస్.ఎన్.ఎల్, సెల్ టవర్ పేల్చిన సంఘటనలో పాల్గొన్నాడు. ఆ 9. 2017 సంవత్సరంలో రామారావు పాలెం మరియు కోటగున్నాలు గ్రామాల (చింతపల్లి మండలం) మధ్య మందుపాతరను పేల్చిన సంఘటనలో పాల్గొన్నాడు. ఎదురుకాల్పులు: 10. 2011 సంవత్సరంలో అమెరియాంబ వద్ద కొరపుట్, ఒడిస్సా లో ఎదురుకాల్పుల సంఘటనలో పాల్గొన్నాడు. 11. 2015 సంవత్సరంలో పలగరేవు, మల్కనగిరి జిల్లా, ఒడిస్సా లో బోటును పేల్చి, కాల్పులు జరిపిన సంఘటనలో పాల్గొన్నాడు. 12. 2016 సంవత్సరంలో రామగృహ, ఒడిస్సా లో ఎదురుకాల్పుల సంఘటనలో పాల్గొన్నాడు. 13. 2017 సంవత్సరంలో కిస్టవరం దరి తూరుబొంగుల వద్ద ఎదురుకాల్పుల సంఘటనలో పాల్గొన్నాడు. 14. 2018 సంవత్సరంలో టిక్కరపాడు, (జడంబో) ఒరిస్సా వద్ద ఎదురుకాల్పుల సంఘటనలో పాల్గొన్నాడు. 15. 2019 సంవత్సరంలో చొప్పకొండ దరి గుడ్లవాడ గ్రామం, తూర్పు గోదావరి జిల్లా, వద్ద ఎదురుకాల్పుల సంఘటనలో పాల్గొన్నాడు. 16. 2019 సంవత్సరంలో మండపల్లి, కొయ్యూరు మండలం, వద్ద ఎదురుకాల్పుల సంఘటనలో పాల్గొన్నాడు ఆస్తుల దగ్ధం 2017 సంవత్సరంలో కుంకుమపూడి గ్రామం, జి.కె.వీధి, వద్ద రోడ్డు యంత్రాలను తగుల పెట్టిన సంఘటనలో పాల్గొన్నాడు.




అంబుష్: 2017 సంవత్సరంలో గిల్లెలబంద, బీడింగ్ వద్ద పోలీసుల కొరకు మాటువేసిన సంఘటనలో పాల్గొన్నాడు. ప్రజాకోర్టులు: ఇతను మావోయిస్టులతో కలిసి తొకరాయి, బత్తునూరు మరియు చేరుకుంపాకల వద్ద ప్రజాకోర్టులలో పాల్గొన్నాడు మరియు పై నేరాలతో పాటుగా అనేక ప్రజావ్యతిరేక సంఘటనలలో పాల్గొన్నట్లు సమాచారం వుంది. ఈ సంధర్భంగా విశాఖ రేంజ్ డి.ఐ.జి., శ్రీ ఎల్.కె.వి.రంగారావు ఐ.పి.ఎస్., మాట్లాడుతూ కాలం చెల్లిన సిద్ధాంతాలతో ప్రజాశాంతికి భంగం కలిగించి ఇలాంటి కార్యక్రమాలు చెయ్యడం మానుకుని జనజీవన స్రవంతిలో కలవాలని చెప్పి ప్రభుత్వం వారికి అండగా ఉంటూ, మంచి జీవితం గడపడానికి ప్రభుత్వం సహకరిస్తుందని, వారి మీద ఉన్న రివార్డు నగదును వారికే అందజేస్తామని మీ ద్వారా మావోయిస్ట్ లకు తెలియజేస్తున్నామని అన్నారు. మావోయిస్ట్ లకు సహకరించకూడదని వారిని ప్రశ్నించే స్థాయికి ప్రజలు చేరుకున్నారు, వారికి దూరంగా జరుగుతున్నారు, ఇది చాలా మంచి పరిణామము, మావోయిస్టు ఎవరి ద్వారగాని, పత్రిక ప్రతినిధుల ద్వారా వచ్చి లొంగిపోవత్చని, ప్రజా సేవ చెయ్యాలంటే జనజీవన స్రవంతిలో కలిసి ప్రజా సేవ చేయవచ్చని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమములు బి.కృష్ణారావు ఐ.పి.ఎస్., ఎస్.పి., విశాఖపట్నం జిల్లా - కె.కె.చాంద్, కమండెంట్, సి.ఆర్.పి.ఎఫ్., 198 బి - ఎస్.సతీష్ కుమార్ ఐ.పి.ఎస్., ఓ.ఎస్.డి., నర్సిపట్నం - ఎస్.సెల్వకుమార్, సెకండ్ ఇన్ కమండెంట్, సి.ఆర్.పి.ఎఫ్., 198 బి - వ్రి.విద్యాసాగర్ నాయుడు ఐ.పి.ఎస్., ఏ.ఎస్.పి, చింతపల్లి - ఎస్.అప్పల నాయిడు, డి.ఎస్.పి., డి.ఎస్.బి., మరియు ఇన్స్పెక్టర్ లు జి.వి.రమణ, ప్ర.వెంకట రావు, కె.మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బాబ్రీ కేసుకు తెరపడినట్టే



విశాఖపట్నం : విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారు సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం బాబ్రీ కేసును కొట్టివేయడంపై స్పందించారు. గత 28 సంవత్సరాలుగా నిరీక్షణకు తెరపడటం ఆనందాన్నిచ్చిందని తెలియజేశారు. ఈ తీర్పుతో బాబ్రీ వివాదానికి పూర్తిగా తెరపడిందన్నారు.

బాబ్రీ కేసును కొట్టేయడం సంతోషందాయకం అని, కేసులో ఉన్నవారిని నిర్దోషులుగా ప్రకటించడాని స్వాగతిస్తున్నామన్నారు. ఈ తీర్పుతో సనాతన ధర్మం రక్షింపబడిందని పేర్కొన్నారు. హిందువులంతా ఆనందించవలసిన విషయంమని తెలియజేశారు. ఈ సందర్భంగా మోడీ ప్రభుత్వానికి విశాఖ శ్రీ శారదా పీఠం తరపున అభినందనలు తెలియజేశారు.

## పీఠాధిపతులను కలిసిన ఆంధ్ర వనవాసి కళ్యాణాశ్రమ ప్రతినిధులు



విశాఖపట్నం : ఆంధ్ర వనవాసి కళ్యాణాశ్రమం ప్రతినిధులు బుధవారం విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులను కలిశారు. పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి, ఉత్తర పీఠాధిపతులు శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామివార్ల ఆశీస్సులు అందుకున్నారు.

గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులకు తమ ఆశ్రమం ద్వారా అందిస్తున్న సేవలను స్వామీజీలకు వివరించారు. గిరిజనుల ద్వారా విశాఖ శ్రీ శారదాపీఠం సేవా కార్యక్రమాల గురించి తెలుసుకుని స్వామిజీని కలిసేందుకు వచ్చామని తెలిపారు. హిందూ ధర్మం పట్ల గిరిజనుల్లో చైతన్యం కల్పించేందుకు విశాఖ శ్రీ శారదాపీఠం చేపడుతున్న కార్యక్రమాలు అభినంద నీయమని ప్రశంసించారు. గిరిజనుల్లో హిందూ ధర్మం పట్ల చైతన్యం పెరుగు తోందని, సాధుసంతుల ఉపన్యాసాలను గిరిజన విద్యార్థులు వింటున్నారని ఆంధ్ర వనవాసి కళ్యాణ ఆశ్రమం ప్రతినిధులు స్వామిజీ దృష్టికి తీసుకొచ్చారు. సంస్థ మార్గదర్శకులు పివి సోమయాజులు, ప్రతినిధులు సుభద్రాల ఉమ, మూర్తి, ఈశ్వర్, కొండబాబు తదితరులు స్వామీజీని కలిసిన వారిలో ఉన్నారు.

## చంద్రమౌళీ
# సేవలు మరువలేనివి




విశాఖపట్నం : వైసీపీ సీనియర్ నాయ కులు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి సనపల చంద్ర మౌళీ సేవలు మరువలేని వని జీవీఎంసీ 50 వ వార్డు వైసీపీ శ్రేణులు గుర్తు చేసుకున్నారు. ఈమేరకు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి సనపల చంద్ర మౌళీ జన్మదిన వేడుక లను వైసీపీ 50 వ వార్డు మహిళ అద్యక్షురాలు పప్పల సునీత ఆధ్వర్యంలో మాధవదార కనక మహాలక్ష్మి కల్యాణమండపంలో బుదవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గున్న విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం .వి.వి సత్యనారాయణ, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు , రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు చంద్ర మౌళీ కి జన్మదిన శుభకాంక్షలు తెలియజేసారు. సమక్యాంధ్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన చంద్ర మౌళీ ఎన్నికల్లో వైసీపీ గెలుపుకు తీవ్రంగా శ్రమించారని ఎటువంటి పదవులు ఆశించకుండా పార్టీలో క్రియాశీలికంగా వ్యవహరించి నాటి నుండి నేటివరకు వై .ఎస్ .ఆర్ సి.పి కి విధేయుడిగా ఉన్న సమర్ధవంత నాయకుడని కొనియాడారు. అంతకుముందు జన్మదిన వేడుకల్లో పాల్గున్న విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం .వి.వి సత్యనారాయణ, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు, రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు మౌళీ చేత కేక్ కట్ చేయించి పార్టీ శ్రేణులకు తినిపించారు.

కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజివ్ గాంధీ, నగర మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరీ, వావిలపల్లి ప్రసాద్ చెల్లా ఈశ్వరరావు, కటుమూరి సతీష్ ,విశ్వనాధరాజు ,కనపర్తి గౌతమ్, దుప్పల పూడి శ్రీనివాస్ , జి.వి రమణి, రెయ్యి వెంకటరమణ , మాసిన లక్ష్మి ,సీపాన రాము , రామకృష్ణ,మాలతీ , సుమతి, రాధా, సరస,సోనీ , వార్డ్ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.



***ఆత్మీయ ఆలింగనం.... ప్రియమిత్రుడు, సహచర రాజకీయ నేత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సనపల చంద్రమౌళి పుట్టినరోజు సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే.రాజు తన అభిమానాన్ని చాటుతూ సనపల చంద్రమౌళి కి ఆత్మీయ ఆలింగనం తో హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం***



***పార్లమెంట్ వాణిజ్యవిభాగం కమిటీ ఛైర్మన్ గా రాజ్యసభ సభ్యులు వైస్సార్సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా వి.విజయసాయిరెడ్డి నియమింపబడిన సందర్భంగా వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.***



***భారతదేశ పార్లమెంటరీ వాణిజ్య కమిటీ ఛైర్పర్సన్ గా రెండవ సారి నియమితులైన రాజ్యసభ సభ్యులు విజయ సాయి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకుని సత్కరించి జ్ఞాపికను అందజేసిన వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, గ్రేటర్ విశాఖ యువజన అధ్యక్షులు కొండా రాజీవ్ గాంధీ***

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com